APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక



కాంగ్రెస్ వచ్చింది
**కష్టాలు వచ్చాయ్**
2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.
-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 03- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 10 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



# కవితక్కను కారు దింపారు!

- బిఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం
- పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్
- హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్
- అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** బిఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరపున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం హరీశ్‌రావు, సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు.



## కటుంబం కన్నా పార్టీయే ముఖ్యం

- కెసిఆర్ నిర్ణయంతో మరోమారు స్పష్టం
- కవిత వెనక ఎవరో ఉన్నారన్న అనుమానం
- బిఆర్ఎస్ నేతలు సత్యవతి, గొంగడి సునీత



## కవితపై భగ్గుమన్న గులాబీలు

- పార్టీ ఆఫీసుల్లో కవిత ఫోటోలు తొలగింపు
- పలు చోట్ల కవిత ఫ్లెక్సీలు దహనం

2 లో..

## బహుజన రాష్ట్ర సమితి!

- కవితక్క కొత్త పార్టీ పేరు ?
- లేదా కాంగ్రెస్‌లో చేరతారా?
- బీజేపీలోకి వెళ్తారా?
- ప్రజా క్షేత్రంలో విభిన్న ప్రచారాలు
- నేడు మీడియా ముందుకు కవిత

**(ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త) :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ బీఆర్ఎస్ తీవ్ర నిర్ణయం తీసుకుంది.

2 లో..



# ఆపండి!



- కాళేశ్వరంపై సీబీఐ విచారణకు బ్రేక్
- తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు
- తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీన
- అప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :** కాళేశ్వరంపై సీబీఐ విచారణకు బ్రేక్ పడింది. అక్టోబర్ 7వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. తెలంగాణ హైకోర్టులో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుకు స్వల్ప ఊరట లభించింది. కాళేశ్వరంపై సీబీఐ విచారణకు హైకోర్టు బ్రేక్ వేసింది. అక్టోబర్ 7వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో తదుపరి విచారణ దాకా తొందరపాటు చర్యలు వద్దని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదికను ప్రభుత్వం ఆదివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ నివేదికపై సుదీర్ఘ చర్చ అనంతరం తెలంగాణ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించింది. అయితే, కమిషన్ నివేదిక ఆధారంగా తమపై తదుపరి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ కేసీఆర్, హరీశ్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు నివే దిక ఆధారంగానే కేసు విచారణను సీబీఐకి ఇవ్వడం లేదని, అన్ని నివేదికలు చూసిన తరువాతనే కేసును సీబీఐకి ఇవ్వడం జరిగిందని ఏజీ సుదర్శన్ రెడ్డి హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇరిగేషన్ శాఖ రిపోర్టును కోర్టుకు సమర్పించారు. అసెంబ్లీలో కాళేశ్వరం నివేదికపై చర్చించడం జరిగింది. తెలంగాణ శాసనసభలో చర్చ అనంతరం సీబీఐ చేత దర్యాప్తు జరిపించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేవలం నిర్ణయం మాత్రమే తీసుకుంది. ఇంకా ఎలాంటి యాక్షన్ జరగలేదని ఏజీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కోర్టు స్పందిస్తూ తదుపరి విచారణ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 7వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.







## తల్లిని ఇలా ధూషిస్తారని అనుకోలేదు

రాహుల్ తదితరుల వ్యాఖ్యలపై మోడీ ఆవేదన

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో కొంతమంది ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై మాట్లాడుతూ ప్రధాని భావోద్వేగానికి లోనయ్యారు. చనిపోయిన తన తల్లిని కాంగ్రెస్-ఆర్జేడీ ఈ విధంగా దూషిస్తారని ఊహించలేదన్నారు. ఈ అవమానం తన తల్లికి మాత్రమే కాదు. బీహార్ తల్లులు, కుమార్తెలకు కూడా అవమానమని వ్యాఖ్యానించారు.



## ఆస్తి గొడవలే!

- కవిత తీరుపై బీజేపీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుంది

**(ప్రత్యేక ప్రతినిధి- నీలగిరివార్త) :** కవిత సస్పెన్షన్ పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఫ్యామిలీ తెలంగాణను దోచుకుందని అన్నారు. ఇందుకు కవిత వ్యాఖ్యలే నిదర్శనం అని అన్నారు. నలగొండ జిల్లా పర్యటనలో భాగంగా రామచంద్రరావు మీడియాతో మాట్లాడారు. దోచుకున్న డబ్బును సరిగ్గా పంచుకోవడంలో వచ్చిన గొడవల వల్లనే కవిత ఆరోపణలు చేసిందన్నారు. ఇదిలా ఉంటే ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని కవితపై సస్పెన్షన్ వేటు వేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేడు పార్టీ సీనియర్లు, కేటీఆర్‌తో సమావేశం అయ్యారు. సీనియర్లతో చర్చించి అభిప్రాయం తీసుకున్న తరవాతనే సస్పెన్షన్ వేటు వేశారు.

## వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

- సరఫరాలో రైతులకు మంత్రి తుమ్మల ఆదేశాలు
- 5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి
- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామనిచెప్పారు. నిన్న ఒక్క రోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటుందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన

మిగతా 2వ పేజీలో..

# ఉచిత విద్యుత్ అంటే వైఎస్

- ఆరోగ్యశ్రీ అన్నా.. వైఎస్సే
- ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి
- వైఎస్ బాటలోనే తానూ ముందుకు వెళుతున్నా
- వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం
- వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సిఎం రేవంత్
- సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందచేత





**హైదరాబాద్- నీలగిరివార్త :** రైతులకు ఉచితవిద్యుత్ అందించాలన్న సంకల్పంతో దానిని అమలుచేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ

మిగతా 2వ పేజీలో..

# అమరావతిలో కీలక నిర్మాణాలు త్వరగా పూర్తి

- నగరం ఆకర్షణీయంగా కనిపించేలా నిర్మాణాలు
- 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశంలో చంద్రబాబు



**అమరావతి- నీలగిరివార్త :** రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఏడు అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు-, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ-, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది. అయితే ఎస్పీవీ పరిధిలోకి బయోడిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని,దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్దంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించను న్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్‌కు సీఆర్డీఏ

మిగతా 2వ పేజీలో..

# కొత్త డీజీపీ ఖరారు!

- ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ బాధ్యతల మార్పు?
- కొద్ది రోజులుగా సీఎం వరుస నిర్ణయాలు
- అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై కసరత్తు
- కొత్త డీజీపీగా ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి ?
- ఆ స్థానంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు ఛాన్స్
- గణపతి ఉత్సవాల ముగింపు తర్వాత ఉత్తర్వులు?



**(ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త) :** తెలంగాణకు కొత్తడీజీపీ నియామకం పైక కసరత్తు జరుగుతోంది. పాలనాపరంగా కొద్ది రోజులుగా సీఎం రేవంత్ వరుస నిర్ణ యాలు తీసుకుంటున్నారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణా రావు పదవీ కాలాన్ని పొడిగించారు. అదే విధంగా ఈ నెలాఖ రున ప్రస్తుత డీజీపీ జితేందర్ పదవీ విర మణ చేయాల్సి ఉంది. ఆయన స్థానంలో కొత్త డీజీపీ ఎవరనేది పోలీసు శాఖలో చర్చ జరుగుతోంది. కాగా ప్రస్తుతం కీలక బాధ్య తలు పర్యవేక్షిస్తున్న అధికారికే డీజీపీ పగ్గాలు ఇస్తారని సమాచారం. ఆ అధికారి వైపే రేవంత్ మొగ్గు చేపే అవకాశం కనిపిస్తోంది. తెలంగాణ ప్రస్తుత డీజీపీ జితేందర్ ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో కొత్త బాస్ ఎవరనే దానిపై చర్చ మొదలైంది. కీలక విభాగాల్లో అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపైనా ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా డీజీపీ నుంచి కీలక విభాగాల్లో మార్పులు తప్పవని తెలుస్తోంది. కాగా, కొత్త డీజీపీగా ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్న శివధర్ రెడ్డిని నియమించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆయన స్థానంలో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను నియమించే అవకాశం ఉంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ డీజీ సీవీ ఆనంద్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీజీగా బదిలీ చేసి, ఆ స్థానంలో

మిగతా 2వ పేజీలో..




# కాంగ్రెస్ వచ్చింది కష్టాలు వచ్చాయ్

**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణ కేంద్రంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ గల్లమెత్తరు. అప్పుడే మంచిగా ఉండే అనే నినాదంతో మా గ్రామం నుంచి పోరాటం, ఫిర్యాదు చేద్దాం, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం, ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరిద్దాం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని మెడలు వంచి సాధిద్దాం అనే కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సుమన్ సేనలు పాల్గొన్నారు. చెన్నూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదల శిబిరం నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు అనంతరం అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ కెసిఆర్ పదేళ్ల పాలనలో తను ఐదేళ్ల చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా అందించిన సేవలలో ఏనాడైనా పత్తి కొనుగోలు కోసం, యూరియా కోసం, వడ్ల కోసం విత్తనాల కోసం రోడ్డు ఎక్కిన సందర్భాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. మరి ప్రస్తుతం ఇలాంటి సమస్యలు వస్తున్నాయంటే కారణం ఏమిటి అని ప్రజలను పట్టించుకునే సమయం ఎమ్మెల్యేకు తీరిక సమయం లేదని ఆయన పెద్దమనిషి అని అన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చిందని రైతులు ధర్నాలు నిరసనలు చేస్తున్నారని అన్నారు. చెప్పులు లైన్లు ఉన్నాయని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజల సమస్యలు తారాస్థాయికి చేరాయని అన్నారు. అందుకోసమే అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ప్రజల నుండి ఫిర్యాదులు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలలో ఏ పథకం రావడం లేదా, ఏమేమి వస్తున్నాయో చెప్పాలని, అవసరమైతే రేపటినుండి తమ గులాబీ నాయకులు కార్యకర్తలు వాడవాడనా, గడపగడపకు తిరుగుతూ ఫిర్యా దులు స్వీకరిస్తారని అన్నారు. స్వీకరించిన ఫిర్యాదులన్నీ పదవ తేదీ నాడు జిల్లా కలెక్టర్ కు లేదా రాష్ట్రస్థాయిలో ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. ప్రజల కోసం ఎంత దూరమైనా ఎంతటి పోరాటానికైనా గులాబీ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని ఇది ఉద్యమ పార్టీ అని అన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగులు వచ్చాయా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాజా రమేష్ సహా పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు సుమన్ అభిమాన సేనాలు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ అంటే వైఎస్

మొదటిపేజీ తరువాయి..

పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు- సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్-కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు. వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే,ఆ స్ఫూర్తికూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆనాడు 'వరి వేసుకుంటే ఉరి' అన్నారు. కానీ మేము 'వరి వేసుకోండి, మేమే కొంటాం' అని చెప్పి బోనస్ కూడా ఇస్తున్నాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవసరమైనంత యూరియాను కేటాయించలేదని ఆరోపించిన రేవంత్ రెడ్డి, దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలి. దీనిపై మంత్రులు శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క దృష్టి సారించి, ఒక ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.

## అమరావతిలో కీలక నిర్మాణాలు త్వరగా పూర్తి

మొదటిపేజీ తరువాయి..

అథార్టీ ఆమో దించింది. అమరావతి గవర్నమెంట్ కాం ప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలుకానున్నాయి. దీం ట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్లనిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మా ణమే కాకుండా ఏడేళ్లపాటు రోడ్ల నిర్వ హణ బాధ్యతను కూడా టెండర్ దక్కించు కున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులతో కార్యాకలాపాలు పెరిగాయని అధికారులు చెప్పగా... అవసరమైన సిబ్బందిని నియమించుకునేందుకు సీఎం అనుమతిచ్చారు.

# అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదు

## సీఎండీ ఎన్.బలరామ్



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

బొగ్గు రంగంలో పోటీని ఎదుర్కోవడానికి వీలుగా ప్రతీ ఒక్క ఉద్యోగి తమ వంతు బాధ్యతగా బొగ్గు నాణ్యత పెంపుదలకు, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి కృషి చేయాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. అన్ని ఏరియాల్లోనూ అనవసర దుబారాను నివారించి పొదుపు పాటించేలా ఏరియాల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో అన్ని విభాగాలు, అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని లక్ష్య సాధనలో అలసత్వాన్ని ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ కేంద్రంగా అన్ని ఏరియాల జీఎంలతో నిర్వహించిన బొగ్గు ఉత్పత్తి, నూతన ప్రాజెక్టుల పురోగతి పై సమీక్షా సమావేశంలో ఎన్ బలరామ్ మాట్లాడారు. ఈ ఏడాది కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఉత్పత్తికి విఘాతం కలిగిందని, ప్రస్తుత లక్ష్యాలను సాధించడానికి ఇకపై రోజుకు 1.8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.10 లక్షల బొగ్గు రవాణా సాధించాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. రోజుకు 12.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలన్నారు. వర్షాకాలం ఓపెన్ కాస్టు గనుల ఉత్పత్తి పై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో భూగర్భ గనుల్లో ఉత్పత్తిని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. యంత్రాల వినియోగాన్ని పెంచాలని, ప్రతీ ఒక్క ఉద్యోగికి కేటాయించిన 8 గంటల షిఫ్ట్ సమయాన్ని కంపెనీ ఉత్పాదకతకు వినియోగించేలా చూడాలన్నారు. కొత్త ప్రాజెక్టుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణ విషయంలోనూ ఎస్టేట్స్ విభాగం అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలని, రికార్డులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ఈ ఏడాది ప్రారంభించనున్న కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అనుమతులు వెంటనే సాధించాలన్నారు. కొత్తగూడెంలో వీ.కే కోల్ మైన్, ఇల్లందులో జే.కే.ఓ.సి గనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది ప్రారంభించదలచిన మూడు గనుల వల్ల 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని, వచ్చే ఏడాది ప్రారంభించాలనుకుంటున్న గనుల వల్ల మరో 10 మిలియన్ టన్నుల ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటి అనుమతుల పురోగతిపై రోజు వారీగా సమీక్ష నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు ఎల్.వి సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం తిరుమలరావు, ఈడీ కోల్ మూవ్మెంట్ బి.వెంకన్న, జీఎం ( కోఆర్డినేషన్, మార్కెటింగ్), టి.శ్రీనివాస్, జీఎం (సీపీపీ), ఎ.మనోహర్ కార్పోరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# వారి పాపం వీరికీ శాపం

- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- రైతును రాజు చేయలే బాధితులను చేశారు కేసీఆర్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సుడిగాలి పర్యటన చేశారు. కోటపల్లి, చెన్నూరు ముంపు ప్రాంతాల్లో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవ్వరు అధైర్యపడవద్దు అని హామీ ఇచ్చారు. కేసీఆర్ కుటుంబం చేసిన పాపం ప్రజలకు శాపంగా మారిందని కమిషన్ల కోసం తప్పుడు ప్రణాళికతో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి సస్యశ్యామలంగా ఉన్న ఉన్న ప్రాంతాలను ముంపు ప్రాంతాలుగా మార్చిన ఘనమైన చరిత్ర బీఆర్ఎస్ నేతలకు చెల్లిందన్నారు. నష్టపోయిన రైతులు ఆవేదనతో చేసే న్యాయమైన పోరాట నిరసనలు ధర్నాలు చేస్తే అసలు సమస్యలకు కారణమైన కేసీఆర్ మోసాలను కప్పిబెడుతూ రైతులను మభ్య పెడుతున్న గులాబీ నాయకుల మాటలు పచ్చి అబద్ధాలన్నారు. కేసీఆర్ అండ్ ఫ్యామిలీ పదేళ్ల అధికారంలో లక్షల కోట్లు దోచుకున్నారని, అధికార అవినీతి పై అసెంబ్లీలో చర్చ జరిగితే బీ.ఆర్.ఎస్ ఎమ్మెల్యే మాట్లాడలేదని, ఇప్పుడేమో నాయకులు ధర్నాలు చేస్తూ రైతుల మీద దొంగ ప్రేమ ప్రదర్శిస్తూ రాజకీయం చేస్తున్నారని అన్నారు. రైతుల మీద ప్రేమ





చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ నాయకులు ప్రచారం కోసం ప్రాజెక్టు దగ్గర, రోడ్లపై కాకుండా కేసీఆర్ ఇంటి ముందు ధర్నాలు చేయాలన్నారు. బ్యాక్ వాటర్‌తో రెండు వందల ఎకరాల్లో పంట పూర్తిగా నష్టపోయామని రైతులు మంత్రికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. రైతులకు అండగా ఉంటానని ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ కాకా వెంకటస్వామి అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్ట్ నిర్మాణానికి కృషి చేశారని గుర్తు చేశారు. తుమ్మడి హెట్టి వద్ద భారీగా నీటి లభ్యత ఉందని, అక్కడి నుంచి గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీరు పంపే అవకాశం ఉండేదన్నారు. నాడు ఈ ప్రాజెక్టుకు పదకొండు వేల కోట్లు రూపాయలు వెచ్చించారని, మరో 24వేల కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చేదని అన్నారు. రైతును రాజు చేస్తామని చెప్పి రైతులను బాధితులుగా చేశారని కేసీఆర్, కెటిఆర్, హరీష్ రావుల పాపం రైతులకు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఓ పెద్ద శాపం అని అన్నారు. కేసీఆర్ హయంలో ఇంజినీర్లు లంచాలు తీసుకొని ధనవంతులుగా మారారని, ప్రజాధనం మొత్తం అవినీతి అధికారుల ఇళ్లలో భద్రంగా ఉందని ఐటీ శాఖ దాడులతో అవినీతి పుట్ట పగిలి నిజాలు వెలుగులోకి వస్తున్నాయి అని అన్నారు. అనంతరం నవరాత్రుల సందర్భంగా గణపతి మండపాల వద్ద జరిగిన పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# బహుజన రాష్ట్ర సమితి!

- కవితక్క కొత్త పార్టీ పేరు ?
- లేదా కాంగ్రెస్‌లో చేరతారా?
- బీజేపీలోకి వెళ్తారా?
- ప్రజా క్షేత్రంలో విభిన్న ప్రచారాలు
- నేడు మీడియా ముందుకు కవిత

**(ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త) :**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ బీఆర్ఎస్ తీవ్ర నిర్ణయం తీసుకుంది. ఆమె వ్యవహారశైలి పార్టీకి నష్టం జరుగుతోందని భావిస్తూ పార్టీ సస్పెండ్ చేసింది. ఇటీవల కాలంలో కవిత తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం జరిగే రీతిలో ఉన్నందున పార్టీ అధిష్టానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తుంది. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు అని బీఆర్ఎస్ రిలీజ్ చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొంది. ఇప్పుడు కవిత ఏం చేయబోతున్నారనే చర్చ రాజకీయవర్గాల్లో జరుగుతోంది?

**కాంగ్రెస్ లో చేరతారా?**

బీఆర్ఎస్ వ్యాఖ్యల వెనుక రేవంత్ రెడ్డి ఉన్నారంటూ ఇటీవల కొన్నివార్తలు వచ్చాయి. దీంతో కవిత కాంగ్రెస్ పార్టీలో చేరతారా?అనే చర్చ జరుగుతోంది. అయితే, తాము కవితను తీసుకోబోమని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. కవిత సస్పెన్షన్ తర్వాత ఆయన మీడియా తో మాట్లాడారు. తాము కవితను తీసుకోబోమని స్పష్టం చేశారు.

**బీజేపీలోకి డౌటే!**

కవిత ముందున్న మరో ఆప్షన్ బీజేపీ. ఆమె కమలం పార్టీలో చేరతారా? అంటే అవకాశం లేదనే చెప్పాలి. బీజేపీ తనను జైల్లో పెట్టిందని ఆమె తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అదే టైమ్‌లో బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ప్రతిపాదన వస్తే తానే వద్దని చెప్పానని గతంలో కవిత తెలిపారు. కాబట్టి, ఆమె బీజేపీలో చేరే అవకాశం లేదు.

**కొత్త పార్టీకే ఎక్కువ ప్రచారం**

కవిత సొంత పార్టీ పెట్టే అవకాశం ఉన్నట్టు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి పేరుతో కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారని వార్తలు వస్తున్నాయి. ఆమె ఏ పార్టీలో చేరే అవకాశం లేదని డైరెక్టుగా కొత్త పార్టీనే పెట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

**కవితవెనుక నడిచేదెవరు?**



బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్ కు గురయ్యారు. ఇప్పుడు ఆమె వెనుక బీఆర్ఎస్ నేతలు ఎవరైనా నడుస్తారా?లేదా అనే చర్చ ఉంది. దానికి ఇప్పుడే సమాధానం చెప్పలేని పరిస్థితి. మరోవైపు తనకంటూ సొంతంగా తెలంగాణ జాగృతి ఉంది. జాగృతి నేతలే ప్రస్తుతం ఆమె బలం.

**ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తారా?**

బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన కవిత బీఆర్ఎస్ ఇచ్చిన పదవిలో కొనసాగుతారా? లేదా?. ఆమె బీఆర్ఎస్‌తో తెగదెంపులు చేసుకునే ఉద్దేశం క్లియర్ గా ఉంటే ఆమె పదవికి రాజీనామా చేయొచ్చని అంటున్నారు. మరోవైపు బీజేపీలో గెలిచిన రాజాసింగ్ పార్టీ నుంచి సస్పెండ్ అయినా ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఆమె కూడా అలాగే ఎమ్మెల్సీగా కొనసాగుతారా? లేదా అనేది ఎదురు చూడాల్సి ఉందని రాజకీయపరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.



# కవితపై భగ్గుమన్న బీఆర్ఎస్ కార్యకర్తలు

- పార్టీ ఆఫీసుల్లో కవిత ఫోటోలు తొలగింపు
- పలు చోట్ల కవిత ఫ్లెక్సీలు దహనం

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :**

తెలంగాణాలో ప్రస్తుతం రాజకీయాలు వర్షాకాలంలో హీటెక్కాయి. ఒకవైపు కాళేశ్వరం వివాదం, మరోవైపు కవిత మాజీ మంత్రి హరీష్ రావుపై చేసిన కామెంట్స్ తెలంగాణలో కాక రాజేశాయి. తెలంగాణవ్యాప్తంగా పార్టీఆఫీసుల నుంచి కవిత ఫోటోల్ని కార్యకర్తలు తీసేశారు. హుస్నాబాద్ మల్లె చెట్టు చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టి, హరీశ్ రావుపై కవిత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆమె ఫ్లెక్సీని దహనం చేశారు. కవిత బీజేపీ నాయకులకు అమ్ముడు పోయినట్లు వ్యవహరిస్తుందని ఆగ్రహంవ్యక్తం చేశారు. పార్టీ నాయకులను కించపరిచే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరికలు జారీ చేశారు.

## కొత్త డీజీపీ ఖరారు!

మొదటిపేజీ తరువాయి..

అదనపు డీజీపీ (శాంతిభద్రతలు) మహేశ్ భగవత్ పేరును ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అదే విధంగా ప్రస్తుతం హోం శాఖ ప్రత్యే క ముఖ్య కార్యదర్శిగా ఉన్న రవిగుప్తాను విజిలెన్స్‌కు, జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా ను హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా నియ మించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి, ఐజీ (పీ అండ్ ఎల్) రమేశ్ సహా పాటు మరికొందరు ముఖ్య అధికారులు, మూడు కమిషనరేట్ల పరిధిలో డీసీపీలు, పలువురు జిల్లా ఎస్పీలు, కమిషనర్లు బదిలీపైన కసరత్తు కొనసాగుతోంది. నిమజ్జనం తరువాత పోలీసు అధికారుల బదిలీలు పోస్టింగ్స్ పైన ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయనుంది.

## వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

మొదటిపేజీ తరువాయి..

ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. రైతుల కు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఇటీవల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు.

# కటుంబం కన్నా పార్టీయే ముఖ్యం

- కెసిఆర్ నిర్ణయంతో మరోమారు స్పష్టం
- కవిత వెనక ఎవరో ఉన్నారన్న అనుమానం
- బిఆర్ఎస్ మహిళా నేతలు సత్యవతి, గొంగడి సునీత



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సస్పెన్షన్ వేటు- వేయడంపై ఆ పార్టీలోని సీనియర్ నేతలు సత్యవతి రాథోడ్, గొంగిడి సునీత స్వాగతించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ.. మూడు నెలలుగా కవిత చేస్తున్న ఆరోపణలపై తమ పార్టీ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తమ పార్టీ నాయకుడు తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశారు. ఆయన నిర్ణయానికి తాము మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కవితను సస్పెండ్ చేయడంతో మహిళలు ఎక్కువగా సంతోషిస్తున్నారని పేర్కొన్నారు. కవిత తీరు బీఆర్ఎస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని చెప్పారు. సోమవారం కవిత చేసిన వ్యాఖలతో కేసీఆర్ చాలా బాధపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టాన్ని నివారించడం కోసం కార్యకర్తలకు మనో ధైర్యం ఇవ్వడం కోసం కవితని సస్పెండ్ చేశారని వివరించారు. పార్టీకి నష్టం చేస్తే సొంత కుటుంబ సభ్యులపైన కూడా చర్యలు తీసుకుంటానని కేసీఆర్ గతంలో చెప్పిన విషయాన్ని సత్యవతి గుర్తు చేశారు. కోట్ల మంది పార్టీ కార్యకర్తల కంటే పేగు బంధం ఎక్కువ కాదంటూ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.తాము ఎన్నిసార్లు చెప్పినా కవిత తన వైఖరిని మాత్రం మార్చుకోలేదన్నారు. పార్టీ కంటే ఎవరు పెద్ద కాదని చెప్పారు. కవిత వ్యాఖ్యలు.. పార్టీ నేతలను మనోవేదనకు గురిచేశాయని చెప్పారు.కవిత వెనుక ఎవరో ఉండి మాట్లాడుతున్నారని సందేహం వ్యక్తం చేశారు. తమ నాయకుడి బిడ్డగా కవితంటే తమకు గౌరవం ఉందన్నారు. కానీ ఆమెకు దక్కిన గౌరవాన్ని కాపాడుకో లేకపోయిందని విచారం వ్యక్తం చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
బుధవారం
03.09.2025


# ఘనంగా స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 2**

ఎల్కతుర్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ (బక్కి) ఆధ్వర్యం ఘనంగా నిర్వహించగా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజానీకం హాజరై ఆయనకు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి నిజమైన ప్రజానాయకుడని కొనియాడినారు తన పాలనలో సాధించిన పథకాలతో ప్రతి రైతు ప్రతి పేద కుటుంబం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు ముఖ్యంగా ఉచిత విద్యుత్ రైతు బీమా 108 104 అత్యవసర సేవలు పావలా వడ్డీ రుణాలు అరోగ్యశ్రీ  పేదలకు ఇళ్ళు జలయజ్ఞం వంటి పథకాలను గుర్తు చేశారు ఆయన తీసుకొచ్చిన సంక్షేమం వల్లే పేదలు రైతులు కార్మిక వర్గాలు నమ్మకంగా జీవించగలిగారని పేర్కొన్నారు అలాగే డాక్టర్ వైయస్ కల నిజమైన కర్షకపాలన అని తెలంగాణలోనూ ఆయన వారసత్వాన్ని కొనసాగించాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందని తెలిపారు యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన అడుగుజాడల్లో నడుస్తామని సంకల్పబద్ధత వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సుగిన సంతాజి సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్ మాజీ సర్పంచ్ గోడిశాల యాదగిరి గోడిశాల రాజయ్య డాక్టర్ రమేష్ బాబు పాక రమేష్ రంజిత్ రెడ్డి బచ్చు బాబు రావు మండ సుమన్ దాట్ల శ్రీకాంత్ వెంకట్ ప్రదీప్ నితిన్ బత్తిని శ్రీనివాస్ రవీందర్ సుధీర్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# నూతన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సంతాజీనీ సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 2**

ఎల్కతుర్తి మండల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చింతలపల్లి మాజీ ఎంపీటీసీ సుకినే సంతాజిని వారి నివాసంలో మండల కాంగ్రెస్ నాయకులు శాలువతో సన్మానించడం జరిగింది ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఆయన మరిన్ని పదవులు చేపట్టాలని ఆయన కష్టానికి తగిన గుర్తింపు ఇచ్చిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ ముప్పు మహేందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొల్లె పోగు రమేష్ బాబు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాలా శ్రీకాంత్ మార్కెట్ డైరెక్టర్ బచ్చు బాబురావు గోడిశాల రాజయ్య పాక రమేష్ కడారి సుధీర్ యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి దాట్ల శ్రీకాంత్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, అంచనగిరి వెంకట్ గోడిశాల ప్రదీప్ వంగనితిన్ లు పాల్గొన్నారు



# వినాయక నిమజ్జనం లో సిఐ శ్రీనివాసులు దౌర్జన్యం

**నీలాగిరి వార్త ఆగష్టు 2**

ఎమ్మిగనూరు పట్టణంలో గత నెల 29 వ తేదీన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ సీఐ శ్రీనివాసులు అత్యంత అసహనంగా దౌర్జన్యంగా ప్రవర్తించడం జరిగింది . వినాయక విగ్రహాలు ఊరేగింపు గా వస్తుంటే సోమప్ప సర్కిల్లో సీఐ మైకు తీసుకొని బహిరంగంగా "వెధవల్లారా "అని హిందువులను తిట్టడం జరిగింది . అదే రోజు రాత్రి ఒంటిగంట సమయంలో ఫైర్ స్టేషన్ వద్ద ఒకరిని సీఐ విచక్షణా రహితంగా కొట్టడం జరిగింది. అంతేకాకుండా 31వ తేదీన సోగనూరు రోడ్డు ఆంజనేయ స్వామి గుడి వినాయకుడు ప్రతి సంవత్సరం జరిగే ఆనవాయితీగా ఊరేగింపుగా రామస్వామి గుడి వద్దకు రాగా సీఐ తన సిబ్బందితో వచ్చి ఆటో డ్రైవర్ని బూటు కాళ్లతో విచక్షణ రహితంగా తన్ని గాయపరిచారు. సిఐ దౌర్జన్య చర్యలతో హిందువులు తిరగబడాల్సిన పరిస్థితిని కల్పించాడు. సీఐ బూటు కాళ్ళతో తన్నుతూ చేసిన దౌర్జన్యాన్ని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తూ ఉంది. సిఐ శ్రీనివాసుల పై జిల్లా ఉన్నతాధికారులు సుమోటో కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉంది. సిఐ ప్రశాంతంగా జరుగుతున్న ఊరేగింపులో అసహనానికి లోనై దౌర్జన్యం చేయడం జరిగింది. ఈ సంఘటనల్లో బాధపడిన హిందువులకి విశ్వహిందూ పరిషత్ సంఘీభావం తెలుపుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సీఐ పై చర్యలు తీసుకోవాలని కోరుతుంది..... ఇట్లు   విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ కసిరెడ్డి ఉపేంద్రరెడ్డి..

# చెడు మార్గాలను వీడండి కొలువుల వైపు అడుగు పెట్టండి ఎస్సై బి సతీష్

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

యువకులు చెడు మార్గం వైపు దృష్టి పెట్టకుండా కొలువుల వైపు అడుగు వేయాలని చీడికాడ ఎస్సై బి సతీష్ సూచించారు. మండలంలోని బైలపూడిలో ఇటీవల డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటిన గంజి రవి, గాడి అనిల్ కుమార్, రొప్పల త్రినాధులను మంగళవారం గ్రామంలోని జన సైనికుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామం పై చెడు ప్రసారం ఉందని, అయితే ప్రస్తుతం అనేకమంది యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారని, అదే లక్ష్యంతో యువకులు యువత దృష్టి పెట్టి కష్టపడి ఉద్యోగాలు సాధిస్తే జీవితాంతం హాయిగా, సమాజంలో గౌరవంగా జీవించగలమన్నారు. కష్టపడకుండా వచ్చే సొమ్ము నిలబడదని దానివల్ల సమాజంలో చెడ్డపేరు తప్పదు అన్నారు. నేడు కష్టపడి చదువుకొని డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటి ఉపాధ్యాయ కొలువుల్లో అడుగుపెట్టే మీరు విద్యార్థుల నడవడికను మంచి మార్గం వైపు పయనించేలా చూసి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా వారికి హితవు పలికారు. కార్యక్రమంలో ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు, జనసేన నేతలు ముర్రు ఈశ్వరరావు, జీవి మూర్తి, సర్పంచ్ భర్త, సత్యనారాయణ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్న సిపిఐ పార్టీ

**అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదరించి గెలిపించండి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక ఉన్న సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించండి**

**జడ్పీటీసీ సీటుతోపాటు అన్ని స్థానాలలో ఎంపిటిసి అభ్యర్థులను సిపిఐ పార్టీ నిలుపుతుంది**

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 2**

సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిమ్మల మనోహర్ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కర్రె బిక్షపతి సిపిఐ జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుకగా సిపిఐ పార్టీ నిరంతరం కృషి చేస్తుంది రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించి గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి కోరారు ఈ మండలంలో అనేక దశాబ్దాలుగా మెట్టప్రాంతంలో ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు త్రాగునీరు అందించాలని రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని వ్యవసాయ కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం ద్వారా నిధులు ఎక్కువ కేటాయించి ఎక్కువ పని దినాలు కల్పించాలని విద్యా వైద్యం అందరికీ అందుబాటులో ఉండాలని గ్రామీణ రోడ్లు నిర్మించాలని ఇండ్లు ఇళ్ల స్థలాలు తో పాటు పశువులకు దావకానతో పాటు మందుల సౌకర్యం అందించాలని వృద్ధుల వికలాంగుల వితంతువుల పింఛన్లతో పాటు అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్న పాటుపడుతున్న కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను ఎంపీటీసీ జెడ్పిటిసితో పాటు వార్డ్ మెంబర్లతో పాటు సర్పంచ్లను గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న దేవాదుల ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు పూర్తి చేసి సాగునీరు అందించాలని శ్రీరామ్ ప్రాజెక్టు ద్వారా  చిన్న చిన్న కాలువలు దెబ్బతిన్న వాటిని పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని ఉట్కూరు రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి శనగరపు రాజ్ కుమార్ సిపిఐ నాయకులు కర్రె లక్ష్మణ్ మర్రి శ్రీనివాస్ కామర వెంకటరమణ మర్రి విజయ్ మరిపెల్లి తిరుమల తండముండయ్య  మోహన్ రెడ్డి కృష్ణకర్ ఎడ్ల చిరంజీవి మంతోటి మల్లయ్య గొట్టేముక్కుల మనోహర్రావు వేముల కుమారస్వామి చంద్రమౌళి పోచయ్య తిరుమల ఊట్కూర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు



# మహానేత స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**- మనిషికి అత్యవసర వైద్య సేవలు అందించిన గొప్ప నాయకుడు వై ఎస్ ఆర్**

**- మహిళలకు పావుల వడ్డీ రుణాలు అందించిన ఘన నేత వైఎస్ఆర్**

**- వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**నీలగిరి వార్త సెప్టెంబర్ 02 వనపర్తి జిల్లా ప్రతినిధి.పెద్ది గారి రంజిత్ కుమార్**

వనపర్తి జిల్లా స్వర్గీయ డా.వైఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయన సేవలను ఆయన కొనియాడారు.మంగళవారం హైదరాబాద్ మాదాపూర్ లో గల కార్యాలయంలో వైఎస్ ఆర్ చిత్రపటానికి ఆయన పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో 108 అంబులెన్స్ సర్వీసులను ప్రవేశపెట్టి మనిషికి అత్యవసర వైద్య సేవలు అందించిన గొప్ప నాయకుడు వై ఎస్ ఆర్ అని ఆయన అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించిన ప్రజాపక్షపాతి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ని ఆయన గుర్తుకు చేసుకున్నారు.రైతు పక్షపాతిగా ఉచిత విద్యుత్ అందించాడు.రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశారన్నారు.ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చేసి ఎంతోమంది విద్యార్థులకు విద్యాపరమైన చేయూతనందించిన మహా నాయకుడని ఆయన పేర్కొన్నారు. మహిళలకు పావుల వడ్డీ రుణాలు అందించారు.ఇలా నిరుపేదలకు ఉపయోగపడే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయన అని ఆయన మనస్ఫూర్తిగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్,ఎస్ ఎల్ ఎన్ రమేష్,ఆర్యభవన్ శీను,కొత్తకోట శేఖర్ లు పాల్గొన్నారు.



# జనసేన అధినేత జన్మదినన సేవా కార్యక్రమాలు

**కొవ్వూరు నీరగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు జనసేన అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కొవ్వూరు పట్టణంలోని మదర్ తెరిసా అనాధ బాలల ఆశ్రమం నందు ఘనంగా నిర్వహించారు. కొవ్వూరు నియోజకవర్గ జనసేన నాయకులు కల్లేపల్లి ప్రభాత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మదర్ తెరిసా అనాధ బాలల ఆశ్రమం నందు అనాధ బాలలకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడంతో పాటు దుప్పట్లను పంపిణీ చేసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను జనసైనికులు ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. పట్టణంలో మదర్ తెరిసా అనాధ బాలల ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల జన సైనికుడు కల్లేపల్లి ప్రభాత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం దిసభ్యకమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, కొవ్వూరు పట్టణ జనసేన మహిళా అధ్యక్షురాలు కడదారి నవ్య, కొవ్వూరు మండల జనసేన అధ్యక్షులు సుంకర సత్తిబాబు,చౌటపల్లి శివ, ఉత్తమ రైతు పుప్పాల సత్యనారాయణ, కొవ్వూరు మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్లు కొప్పాక విజయకుమార్, గంగ మల్ల స్వామి,జక్కల శ్రీనివాస్, అచ్యుత రాయుడు, పోలిశెట్టి శివ, పెరుగు సాంబశివ తదితర కొవ్వూరు నియోజకవర్గం జనసైనికులు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు



# ఇన్ఫర్మేషన్ కాలనీలో శ్రీ చత్రపతి శివాజీ యూత్ ఐకాన్స్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు

**- ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**హయత్ నగర్ నీలగిరి వార్త**

హయత్ నగర్ డివిజన్ ఇన్ఫర్మేషన్ కాలనీలోని శ్రీ చత్రపతి శివాజీ యూత్ ఐకాన్స్ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన స్వయంగా అన్న ప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ..వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆ గణనాథున్ని వేడుకున్నట్లు వారు తెలిపారు. విఘ్నాలను తొలగించే ఆదిదేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి స్థానికులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ మల్లేష్ రావు,  వెంకట్, మధు, నాగభూషణ్, చరణ్, మిన్ను, సన్నీ, రాఘవేంద్ర, సభ్యులు పాల్గొన్నారు.



# వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

చీడికాడ:నీలగిరి వార్త ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సి డి సి చైర్మన్ సుంకర శ్రీనివాసరావు, చీడికాడ ఎంపీపీ కురచా జయమ్మ కోరారు. మంగళవారం రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను చీడికాడ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి భూమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని. రాష్ట్ర ప్రజలకు ఉచితంగా వైద్యం అతి వేగంగా అందించేందుకు. 104, 108, ఆరోగ్యశ్రీ వంటి పథకాల రూపొందించి అమలు చేయడమే కాకుండా, పూరి గుడిసెల్లో ఉంటున్న అనేక కుటుంబాలకు స్లాబ్ ఇల్లు నిర్మించుకునేలా ఇందిరమ్మ పథకం అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఇదే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి ప్రజామనిషిగా ప్రజానేతగా ప్రతి ఒక్కరి గుండెల్లో శరగని ముద్ర వేసుకున్నారన్నారు. అటువంటి మహానేత ప్రస్తుతం మనలో లేకపోయినా ఆయన అమలుపరిచిన పథకాలు తరతరాలుగా ప్రజల మనసుల్లో ఉండిపోతాయన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజబాబు, యూత్ అధ్యక్షుడు సోమనాయుడు, ఉపాధ్యక్షుడు పరవాడ మహేష్, తోపాటు మండలంలోని వైసీపీ కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.



# కోతకు గురవుతున్న యేటి ఒడ్డు

## స్పందించని అధికారులు భయాందోళనలో ప్రజలు

వి మాడుగుల నీలగిరి వార్త ప్రతినిధి




ఏటి ఒడ్డు కోతకు గురి కావడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళన మధ్య నలిగిపోతున్నారు. అనకాపల్లి జిల్లా మాడుగుల మండలంలోని వంటర్ల పాలెం గ్రామ సమీపాన తాచేరు నది ప్రవహిస్తుంది. నది కి ఒక వైపున వంటర్లపాలెం గ్రామం ఉండడంతో ఏటి గట్టు కాస్త కోతకు గురవుతుండడంతో గ్రామస్తులు క్షణం క్షణం భయం భయంగా గడుపుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తాచ్చేరు కాస్త ఉధృతంగా ప్రవహిస్తోంది. గట్టుపై ఉన్న ఓ పాక కొట్టుకుపోగా ప్రస్తుతం ఒక ఇల్లు పక్కన ఉన్న చెట్లు కొట్టుకుపోయే స్థితికి చేరుకున్నాయి. దీంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళన మధ్య నలిగిపోతున్నారు. గట్టు కాటిస్తా కొట్టుకుపోతే నీరంతా గ్రామం పై పడుతుందని పంట పొలాలు సర్వనాశనం అవుతాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి గట్టు కొట్టుకుపోకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండ లేడీస్ సింగమలై ఈశ్వరమ్మ

## కష్టాల కడిలీలో ఉన్న వారి వెంట నడుస్తున్న మహిళ నేత

## ఎండా వాన కాదు ప్రజా సమస్యలే ముందు

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి



కష్టాల కడిలిలో ఉన్న వారిని వెంట నడుస్తూ, ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ ఎండ వాన పగలు రాత్రి అనుకుంటా ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపుతున్నారు లేడీస్ సింగమలై ఈశ్వరమ్మ అనక తప్పదు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజక వర్గంలో ఉన్న వారందరికీ వీరు వారు అనే తారతమ్యం లేకుండా కష్టం వచ్చిందనీ ఈశ్వరమ్మ కు తెలియడమే ఆలస్యం ఎంత దూరమైన ఆఘూ మేఘూలుగా మీకు నేను మీకు ఉన్నాను అంటూ వాలిపోయి చేదోడు వాదొ డుగా నిల్చొని కష్టాల్లో ఉన్న కుటుంబలకు కొండంత అండగా బలం భరోసా ఇస్తూ నిలుస్తున్నారు. వారిని ఆదుకోవడానికి ఎంత దూరానికైనా, ఎంత కష్టమైన తెగిస్తూ ముందుకు వెళ్ళే గుణం కలిగిన నేత ఎవరైనా ఉన్నారంటే అది ఈశ్వరమ్మ కె దక్కుతుంది. ఇందుకు ఉదాహరణగా ఆదివారం సాయంత్రం చింతలవీధి లో వినాయక చవితి వేడుకల్లో ఊరేగింపులో జరిగినా అతి భయంకర ఘటనలో మృతుల కుటుంబాలకు వెన్నంటి ఉంటూ సహాయ సహకారలు అందిస్తూఆ కుటుంబలకు నష్ట పరిహారం అందించాలని మృతుల కుటుంబాలకు తరుపున ఉదయం నుంచి చింతలవీధి లో హైవే పై బైట హించి ఆందోళన చేస్తూ కొండంత అండగా బలం కలిగించి బరోసా ఇచ్చిన ఘనత ఈశ్వరమ్మ కె దక్కుతుంది. ఏ రాజకీయ నాయకుడు కూడా మృతుల కుటుంబాలకు అండగా నిలబడలేని పక్షంలో ఆమె నిల్చోవచంతో పలువురు ఆమె గొప్పతనమని హర్షం వ్యక్తం చేశారు. ఇదే కాదు ఇదివరకు హైవే పనుల్లో కోడపల్లి వద్ద గోతిలో నీరు నిలువ వున్న ప్రాంతంలో ప్రమాదవశాతు పడి ఒక వ్యక్తి మరణించిన విషయం తెలుసుకున్న ఈశ్వరమ్మ చింతపల్లి నుండీ అఘా మేఘాలుగా వచ్చి ఆ కుటుంబానికి న్యాయం జరిగేటట్లు పోరాటం చేసి ఆ కుటుంబానికి న్యాయం చేశారు. ఇలా చెప్పుకొంటూ పోతే చాలానే ఉంది. అంతే కాదు రాజకీయలకు అతీతంగా పోరాటం చేస్తుంటే సమస్య పరిష్కార చేయడంలో ఈశ్వరమ్మ దిట్ట అందుకే ఆమెకు గిరిజన ప్రాంతంలో మరో పేరు కూడా ఉంది లేడీ సింగమలై అని పిలుస్తారు. అధికారుల సైతం ఆమె అంతే ఒక రేంజ్ లో వణుకు ఎందుకంటే సమస్య పట్టుకుంటే ఉడుము పట్టు అన్నట్లు పట్టుకొని పరిష్కారం అయ్యే వరకు అధికార్లకు యమా పాసి గా వదలకుండా పనుల చూపిస్తూ అందరి మన్ననలుపొందుతున్నారు. మన లేడీ సింగమలై ఈశ్వరమ్మ

# వాడ వాడలా జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి



జనసేన పార్టీ అధ్యక్షుడు మహానేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమాన లోకం మంగళవారం వాడవాడలా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. చోడవరం నియోజకవర్గ ఇన్చార్జి పి.వి.ఎస్.ఎన్.రాజు స్థానిక పార్టీ కార్యాలయంలో బర్త్ డే కేక్ కట్ చేసి అభిమానులకు మిఠాయిలు పంచారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు. పేదలకు మహిళలకు వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి పి. వి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ తమ అధినేత ఆశయాలు కొనసాగించేందుకు జన సైన్యం ఎన్నడూ ముందుంటుందని తెలిపారు. సేనాని ఆనతి మేరకు ప్రజాసేవకే అంకితమన్నారు. అనంతరం అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రామ అప్పారావు, చోడవరం పి.ఏ.సి.ఎస్. అధ్యక్షుడు గూనూరు మూలు నాయుడు, కరణం శేఖర్, సియాద్రి జగదీష్, నందవరపు రమాదేవి, బండి గోపి, జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిల కోసం 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం'

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



?కొవ్వూరు ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిల చెల్లింపుకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏపీజిఈఏ పిలుపు మేరకు, మంగళవారం మధ్యాహ్నం కొవ్వూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమం జరిగింది. ?ఈ కార్యక్రమానికి ఏపీజిఈఏ కొవ్వూరు శాఖ ఉపాధ్యక్షులు జి. అనిత, మణి ప్రభావతి, నాగవాణి తదితరులు నాయకత్వం వహించారు. ఏపీజిఈఏ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్. సూర్యనారాయణ రూపొందించిన వీడియో సందేశాన్ని ఈ సందర్భంగా ప్రదర్శించారు. అందులో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించవలసిన రూ. 25 వేల కోట్ల బకాయిలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు.?ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీజిఈఏ జిల్లా అధ్యక్షుడు పి. గిరి ప్రసాద్ వర్మ మాట్లాడుతూ, పెండింగ్ డి.ఏ.లు, బకాయిల చెల్లింపు వంటి సమస్యల పరిష్కారానికి తమ సంఘం పోరాడుతోందని తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పే రివిజన్ కమిషన్ ( పిఆర్ సి )ను నియమించాలని తమ సంఘం డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగులను సమాయత్తం చేస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతమైందని ఆయన పేర్కొన్నారు. సచివాలయ ఉద్యోగుల సమస్యలపై కూడా తమ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తులు సమర్పించిందని తెలియజేశారు.?ఏపీజిఈఏ జిల్లా ఉపాధ్యక్షులు పి. రవికుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి స్వయంగా చొరవ తీసుకోవాలని సూచించారు. కేవలం వ్యక్తులు సమస్యలు పరిష్కరిస్తారనే కబుర్లు నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు.
?ఏపీజిఈఏ కొరుకొండ తాలూకా శాఖ కార్యదర్శి భగవాన్ దాస్ మాట్లాడుతూ, ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు పడుతూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని, ప్రభుత్వం తక్షణమే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు తమ సమస్యలను ఏపీజిఈఏ నాయకులకు వివరించారు. ఆకాశ రామన్న పిటిషన్లపై విచారణ జరిపే సంస్కృతి వైద్య ఆరోగ్య శాఖలో నెలకొనడం పట్ల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులతో సమావేశమై తగు కార్యాచరణను ప్రకటించాలని ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు.

# వాలిన స్తంభాలు మార్చిన విద్యుత్ సిబ్బంది నీలగిరి వార్త కథనానికి స్పందన

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి



విద్యుత్ స్తంభాలు వాళ్లే ప్రమాదభరితంగా ఉన్న వాటిని మార్చి కొత్త స్తంభాలు వేశారు. చీడికాడ మండలంలోని జైతవరంలో ఇళ్ల మధ్య పొలాల్లో విద్యుత్ స్తంభాలు వాలి ప్రమాద భరితంగా ఉన్న వైనం నీలగిరి వార్త పత్రికలో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనానికి స్పందించిన చీడికాడ మండల విద్యుత్ ఉపకేంద్రం ఏఈ ఎన్ వెంకట్రావు సిబ్బందిని ఆదేశించి తక్షణమే మార్చాలని సూచించారు. దీంతో లైన్ ఇన్స్పెక్టర్ , లైన్మెన్ ల ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం వాలిపోయి ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి నాణ్యమైన స్తంభాలను వేసి, వేలాడుతున్న వైర్లను సరిచేసి ప్రమాదాలను నివారించారు. దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేయగా తక్షణమే స్పందించినందుకు సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# మండలంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి



మండలంలోని కించమండ గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కించమండ గ్రామంలో కేక్ కట్ చేసి జన సేన సైన్యం తీపిని పంచుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ సంయుక్త కార్యదర్శి బంగురు రామదాసు పాల్గొని మాట్లాడారు.గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చెందే విధంగా ఉప ముఖ్యమంత్రివర్యులు కృషి చేస్తున్నారని ఆయన యొక్క కృషి వలన గిరిజన ప్రాంతం అభివృద్ధి అవుతుందని అదే విధంగా గిరిజనులకు ఉపదేశాలు చేస్తూ కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డుంబ్రిగుడ మండల అధ్యక్షులు దనేశ్వరారారు కించుమండ పంచాయతీ జనసేన పార్టీ వార్డు మెంబర్ బుర్జా ముత్యాల నాయుడు డుంబ్రిగుడ గూడా మండల కార్యదర్శి మల్లికార్జున్ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ సంయుక్త కార్యదర్శి కొన్నేడి లక్ష్మణరావు జనసేన పార్టీ నాయకుడు సమర్ధి రఘునాథ్ %య% జనసేన పార్టీ జనసైనికులు పాల్గొన్నారు.

# హనుమాన్ మాన్యుసూక్త హెూమం, లక్ష గరికె పూజలు

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలోని పి.ఎస్ పేట బ్రాహ్మణ వీధి లో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏడవ రోజైన మంగళవారం హనుమాన్ మన్యుసూక్త హెూమం, లక్ష గరికె పూజలు చేయించి, పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆలయ చైర్మన్ పుత్రేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు. సుందరకాండ, హనుమాన్ చాలీసా పారాయణం జరిపినట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దీక్షాపరులుచే వేద స్మార్త ఆగమ శాస్త్ర రీత్యా ల క్ష గరికె పూజలు, హెూమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ అర్చకులు ఆరవెల్లి శేష సూర్య గోపాలచార్యులు, గోవిందా చార్యులు, నరసింహాచార్యులు తెలియజేశారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులు, గణేష్ దీక్షాపరులుచే శ్రీ లక్ష్మీ గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, ఉపనిషత్తు పారాయణం నిర్వహిస్తున్నట్లు అర్చకులు, ఉత్సవ కమిటీ తెలియజేశారు. గణపతి నవరాత్రులలో ప్రతిరోజు దీక్షాపరులైన భక్తులకు నిత్య అన్నదానం నిర్వహిస్తూ ఉండడం ఇక్కడ మరో ప్రధాన విశేషం. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గుంటూరు సత్యనారాయణ, విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు ప్రజా సంక్షేమ పాలనే లక్ష్యంగా తీసుకుని నిరాడంబర జీవనాన్ని గడుపుతూ నిరంతరం ప్రజల అభివృద్ధికి శ్రమిస్తున్న నాయకుడు జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని రాజమండ్రి జనసేన ఇన్చార్జ్ వై శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలను కొవ్వూరు పట్టణ జనసేన అధ్యక్షులు దేగల రాము ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొవ్వూరు పట్టణం మేరక వీధిలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, సురపనేని చిన్ని, తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించారు.సుమారు వందమంది జనసైనికులు రక్తాన్ని దానం చేశారు అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు రెండో వార్డ్ లోని బోర్డు స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా వై శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి పవన్ కళ్యాణ్ నిరాడంబరానికి నిదర్శనమని ఆడంబరాలను పక్కనపెట్టి ప్రజాసేవ పరమావధిగా పనిచేస్తున్న నాయకుడని అన్నారు ఆయన ఆశయాలను ప్రతి ఒక్క జన సైనికుడు ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కొవ్వూరు పట్టణ జనసేన అధ్యక్షులు దేగల రాము మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత 15 సంవత్సరముల నుండి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేయడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం అందక ఎందరో ప్రాణాలను కోల్పోతున్నారని అటువంటి వారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయం అని పవన్ కళ్యాణ్ ఆదేశాలను అనుసరిస్తూ రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కొవ్వూరు నియోజకవర్గ జనసైనికులు సంయుక్తంగా కలిసి పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల జనసేన అధ్యక్షులు సుంకర సత్తిబాబు తాళ్లపూడి మండలం జనసేన అధ్యక్షుడు గంటా కృష్ణ కొవ్వూరు పట్టణ జనసేన మహిళా అధ్యక్షురాలు కడదారి నవ్య, కల్లేపల్లి ప్రభాత్ , ఎంపీటీసీ ఎరుబండి సురేష్,కొప్పాక విజయ్ కుమార్,గంగ మల్ల స్వామి జక్కల శ్రీనివాస్ అచ్యుతరాయుడు, చౌటుపల్లి శివ పోలిశెట్టి శివ, పెరుగు సాంబశివ నా మన చిన్న బూరయ్య భారతీయ జనతా పార్టీ నాయకులు పిల్లలు మరి మురళీకృష్ణ, బోడపాటి ముత్యాలరావు, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు



# పట్టణాన్నిపరిశుభ్రంగాఉంచడంలో ప్రజలు భాగస్వాములు కావాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరుపట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ సిబ్బందితో ప్రజలు సహకరించాలని కొవ్వూరు మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని ఎనిమిది తొమ్మిది పది వార్డులలో మున్సిపల్ పారిశు ద్ధ్య సిబ్బందితో గ్యాంగ్ వర్క్ నిర్వహించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు భాగస్వాములు కావాలని డ్రైనేజీలలో చెత్తను వేయడం వల్ల చెత్త పేరుకుపోయి డ్రైనేజీలలో ము రుగునీరు నిలిచి ఉండిపోవడం జరుగుతుందన్నారు. ప్రతి వార్డులోనూ మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటికి వచ్చి చెత్తను సేకరిస్తున్నారని అయినప్పటికీ ప్రజలు చెత్తను రోడ్డుపైన డ్రైనేజీలలో వేయడం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. ఖాళీ స్థలాలలో మొక్కలు పెరిగి విష పురుగులు చేరుతున్నాయని ఖాళీ స్థలాల యాజమానులు ఖాళీ స్థలాలను శుభ్రం చేయించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సానిటరీ మేస్త్రిలు రాజన్న అప్పారావు రాజు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మది శుభాకాంక్షలు తెలిపిన

బిజెపి మండల అధ్యక్షులు చంద్రకాంత్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బిజెపి నవపేట్ మండల ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ. ఈరోజు మాజీ ఎమ్మెల్యే .కె ఎస్. రత్నం జన్మదిన వేడుకలు మొయినాబాద్ లోని తన స్వగృహంలో నిర్వహించగా ఈ వేడుకలో పూర్తి మండల కమిటీ మరియు వివిధ గ్రామాల బూత్ స్తాయి కార్యకర్తల వరకు సుమారు 100మందికి పైగా నాయకులు కార్యకర్తలతో బయలుదేరి శుభాకాంక్షలు తెలియజేసినట్లుగా చెప్పారు కే.ఎస్ రత్నం . ప్రజల కోసం పాటుపడే నాయకుడు ఇలాంటి .వ్యక్తిని అభివృద్ధి కోసమే తను ఎమ్మెల్యేగా ఉన్న ఐదు సంవత్సరాలు అహర్నిశలు శ్రమించే వ్యక్తి మనకు నాయకుడు కావడం మన చేవెళ్ల గడ్డపై పుట్టడం చేవెళ్ల ప్రజలు చేసుకున్న సుకృతమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నవపేట్ మండల, జిల్లా రాష్ట్రస్థాయి నాయకులు, మాజీ మండల అధ్యక్షులు, కార్యకర్తలు వివిధ మార్చాలా అధ్యక్షులు మండలంలోని అన్ని గ్రామాల బిజెపి బూత్ అధ్యక్షులు మాజీ సర్పంచ్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



## వినాయక పూజ కార్యక్రమం లో కుటుంబ సమేతంగా పాల్గొన్న, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ .ఈరోజు తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు విజయవంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా పూర్తి కావడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా నిమజ్జనం సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోతైన నదులు, చెరువుల్లోకి వెళ్ళవద్దని సూచించారు. యువత మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రత్యేకంగా తెలిపినారు.పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందించడంలో ఈ వేడుకలు ఎంతగానో సహాయపడ్డాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సరోజా , ఆర్ఐ అంజాత్ పాషా , ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ డైవర్షన్ డ్రామాలు

- హామీలు అమలు చేతగాక బురద జల్లే విధానాలు.

- అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి

**శ్రీశైల్ రెడ్డి తాండూరు, సెప్టెంబర్ 2**

కాంగ్రెస్ డైవర్షన్ డ్రామాలు ఆడుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన మాజీ సీఎం కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా మంగళవారం తాండూరు పట్టంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడం చేతగాక బురద జల్లే విధానాలు చేస్తుందని విమర్శించారు. పీసీ ఘోష్ రిపోర్ట్ పీసీసీ రిపోర్ట్ అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి అన్నారు. సిబిఐ అంటే కాంగ్రెస్ బీజేపీ రెండు పార్టీలు కలిసి కాళేశ్వరం పై కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, వెంకట్ రెడ్డి, శోభారాణి, శకుంతల, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, రామలింగా రెడ్డి, రమేష్, సలీం, వరాల శ్రీనివాస్ రెడ్డి, ముక్తార నాజ్, జనార్ధన్ రెడ్డి, పాండురంగ రెడ్డి, అనంతయ్య, ఇర్షద, చందు ముదిరాజ్, ముస్తఫా, వెంకటయ్య, వడ్డే రాములు, కృష్ణ, మానసనపల్లి రవి, చంద్ర శేఖర్ గౌడ్, బీఆర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు.



# నవాబు పేట్ మండలంలో బిఆర్ఎస్ ధర్నా

వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతాం

నవాబుపేట్ మండల అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బి.ఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం కార్యదర్శి, నవాబుపేట్ బిఆర్ఎస్ .ముఖ్య సలహాదారులు ఏం విజయ్ కుమార్ . సలహా మేరకు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత్ కుమార్, పురుషోత్తం,ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆఫ్సర్ ఖాన్, అధికారప్రాతినిధి కడిచర్ల సుధాకర్,దాస్ గౌడ్, మాణిక్ రెడ్డి, జగన్ రెడ్డి, ఎస్. సి. సెల్ అధ్యక్షులు. కావాలి రాజు, సంతోష్, బి సి సెల్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్,యూత్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, జామ చంద్రం రాజు,మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది. బీడువారిన భూములకు నీళ్లిచ్చింది కాళేశ్వరం ప్రాజెక్టు కాళేశ్వర ప్రాజెక్టు అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్లు, 203 కిలో మీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 141 టీఎంసీల స్టోరేజీ, 530 మీటర్లకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల నిటి ఉపయోగం... ఇంత పెద్ద కాళేశ్వర ప్రాజెక్టులో కేవలం ఒక బ్యారేజీలోని 100 పిల్లర్లలో 3 పిల్లర్లు కుంగాయని రాద్ధాంతం చేస్తున్నారు. కమిషన్ల పేరుతో కేసీఆర్ గారిపై బురద చల్లే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోంది.బీఆర్ఎస్ పార్టీని అణగదొక్కేందుకు కాంగ్రెస్, బీజేపీ ములాఖత్ అయ్యాయి.కమిషన్ల పేరుతో ఎంక్వైరీలతో కాలయాపన చేస్తూ బీఆర్ఎస్ను బద్నాం చేసే ప్రయత్నాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతాం 6 గ్యారంటీలు, 420 హామీల అమలు మరిచి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు, అన్ని వర్గాలకు అన్యాయం చేస్తోంది బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై పూటకో మాట చెబుతూ.. బీసీలకు అన్యాయం చేసింది రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతాం కార్యక్రమంలో



## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కళారూపాలు ఉండాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి లో పనిచేస్తున్న గారెపాక బిక్షపతి, చింతల స్వప్న లు రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇరువురికి జిల్లా పౌర సంబంధాల అధికారి ఆకుల చెన్నమ్మ, సిబ్బందితోపాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో కళారూపాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంతోపాటు పరిసరాల పరిశుభ్రత, ప్రజల వ్యక్తిగత ఆరోగ్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంటువ్యాధులు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకోవడానికి కళారూపాలు ఎంతగానో దోహద పడ్డాయన్నారు. బదిలీపై వెళ్తున్న కళాకారులు ఆయా జిల్లాలో తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, సాంస్కృతి కార్యక్రమాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ప్రజల్లో వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ అధికారుల మన్ననలను పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు.



## జక్కుల కిరణ్ ముదిరాజ్ మానవత్వం - వినాయక నగర్‌లో పేద పిల్లలకు విద్యా దీపం

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

**సెప్టెంబర్ 2**



మల్కాజిగిరి నియోజకవర్గం లోని 137 వినాయక నగర్ డివిజన్‌లో జంగాల వీధిలో నివసించే బుడగ జంగాల సముదాయానికి చెందిన పేద కుటుంబానికి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) కార్యవర్గ సభ్యుడు జక్కుల కిరణ్ ముదిరాజ్ సహాయహస్తం అందించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువును మధ్యలోనే ఆపేసిన తూర్పాటి ఎల్లమ్మ మనవరాలు సంధ్యారాణి మరియు మనవడు అజయ్‌లను నేరేడ్‌మెట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, వారికి అవసరమైన పాఠ్యపుస్తకాలు, ఆహార పదార్థాలు అందజేశారు. అంతేకాకుండా, వారి కుటుంబ ఆర్థిక భారం తగ్గించేందుకు నగదు రూపంలో సహాయం కూడా చేశారు.ఈ సందర్భంగా జక్కుల కిరణ్ ముదిరాజ్ మాట్లాడుతూ, "విద్య అనేది ప్రతి బిడ్డ హక్కు. ఈ ఇద్దరు పిల్లల విద్యాభివృద్ధికి భవిష్యత్తులోనూ నా వంతు సహాయం కొనసాగిస్తాను. వినాయక నగర్ డివిజన్‌లో ఎటువంటి సమస్య ఉన్నా, సమాజ అభివృద్ధి కోసం నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు పంజా శ్రీకాంత్ యాదవ్ కూడా పాల్గొని, కిరణ్ గారి సేవా స్ఫూర్తిని ప్రశంసించారు. స్థానిక ప్రజలు కూడా ఈ చొరవను స్వాగతిస్తూ, పేద కుటుంబాలకు విద్యా అవకాశాలు కల్పించే ఈ ప్రయత్నం సమాజంలో సానుకూల మార్పును తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కిరణ్ గారి ఈ సేవా కార్యక్రమం, విద్య ద్వారా పిల్లల భవిష్యత్తును ప్రకాశవంతం చేయడంతో పాటు, సమాజంలోని నిరుపేద వర్గాల ఉన్నతికి ఒక ఆదర్శంగా నిలుస్తోంది.

## లిస్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మంగళవారం నవాబ్ పేట్ మండలం అర్కతల గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల రైతులకు, ప్రజలకు ఎస్బిఐ అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం కేవలం రూ.436లు చెల్లించి రూ.2 లక్షల జీవిత బీమా రక్షణ పొందవచ్చని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా వారిక ప్రీమియం రూ.20తో 2 లక్షల బీమా సదుపాయం అందుతుందని అన్నారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా అతి తక్కువ పెట్టుబడితో వృద్ధాప్యంలో అత్యధిక ప్రయోజ నాలు పొందవచ్చని తెలిపారు. పంట రుణాలు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు మరియు రీకెవైసి సేవలను ఎస్బిఐ అందించడం జరుగుతుందని వారు తెలిపారు.అవగాహన సదస్సులో ఆర్‌బిఐ ఎజిఎం తాన్య శర్మ, డీజీఎంలు కుమార్ రోహిత్, సతీష్ కుమార్ జనరల్ మేనేజర్, వికారాబాద్ రీజియన్ ఎజిఎం నితిన్ కుమార్, రమ్య, ఎల్డిఎం యాదగిరి, ఎంపిడిఓ, అనురాధ ఎజిఎం ఎస్ఎల్‌బిసి శ్రీహరి నవాబ్‌పేట బ్రాంచ్ మేనేజర్ అరుణ్ కుమార్ లతోగ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.



## రాష్ట్రాన్ని బాగుచేస్తే సీబీఐ కేసులా

- మెతుకు ఆనంద్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

కాళేశ్వరం ప్రాజెక్టు పైన కెసిఆర్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లికేటీఆర్ ఆదేశాల మేరకు ఈరోజు లినల్ల వస్త్రాలు ధరించి %దీజ% కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఘోష్ కమిషన్ కాదు ఘోస్ట్ కమిషన్ అనే ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ.. వికారాబాద్ పట్టణంలోని తన నివాసం నుండి బయలుదేరిన వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ భజన చేస్తూ, స్వయంగా తానే తబలా వాయిస్తూ... ప్రజల కష్టాలు పట్టించుకునేలా, ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించేలా ఈ ప్రభుత్వానికి మేలుకొలుపాలని ఆ విఘ్నేశ్వరుడిని వేడుకుంటూ బీజెర్ చౌరస్తా మీదుగా ఎన్టీఆర్. చౌరస్తా వరకు కాలినడకన వెళ్లి నిరసన వ్యక్తం చేసారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించే తెలివి ఈ ప్రభుత్వానికి ఐవ్వాలని ఆ గణనాథుడిని సవినయంగా వేడుకున్నారు. రాష్ట్రాన్ని బాగు చేసిన కెసిఆర్ గారి మీద కుట్రలు మాని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఆలోచించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు.



## మెగా రక్తదాన శిబిరం విజయవంతం 33 యూనిట్ల రక్తం సేకరణ

**చీడికాడ ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. మండలంలోని బైలపూడిలో జనసేన నేతలు ఆధ్వర్యంలో విశాఖ రక్తదాన శిబిరం సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 33 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొగా వైద్య సిబ్బంది వారి నుండి 33 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. చీడికాడ మండల జనసేన పార్టీ అధ్యక్షులు జీవీ మూర్తి, పార్టీ సీనియర్ నాయకులు ముర్రు ఈశ్వర్ మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ విసి ముర్రు ముత్యాల నాయుడు, ఎస్సై బి సతీష్ చేతుల మీదుగా రక్తం దానం చేసిన యువకులకు పండ్లు ఓఆర్ఎస్ పానీయాలు అందించారు. ఈ సందర్భంగా ముత్యాల నాయుడు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే మరొకరి కి ప్రాణం పోయడం అంటూ కొనియాడారు, ప్రతి ఏడాది ఈ గ్రామంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించి మరొకరికి ప్రాణదాతలుగా నిలుస్తున్న యువకులను అభినందించారు. ఈ గ్రామంలో యువకులు ఈ విధంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, ఇలానే సేవా కార్యక్రమాలు సైతం యువకులు నిర్వహించాలని ఎస్సై బీ సతీష్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాజి ముగ్గుల సత్యనారాయణ, జనసేన సైనికులు యువకులు, పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రజాసేవలో ఎప్పుడూ ముందుంటు ప్రజల సంక్షేమమే జీవిత ఆశయంగా చేసుకొని తన జీవితాన్ని ప్రజల కొరకే అంకితం చేసిన నేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని కొవ్వూరు పట్టణ జనసేన మహిళా అధ్యక్షురాలు కడదారి నవ్య అన్నారు. మంగళవారం జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్54 వ పుట్టినరోజుని పురస్కరించుకొని కొవ్వూరు పట్టణ జనసేన మహిళా అధ్యక్షురాలు,నూలువెంకటరత్నం సత్రం ట్రస్ట్ డైరెక్టర్ కడదారి నవ్య ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణంలోని శ్రీ కాశి విశాలాక్షి అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం నందు పవన్ కళ్యాణ్ పేరు గోత్రంపై అర్చన చేయించి మహా రుద్రాభిషేకం, పంచామృతాల అభిషేకం,ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా నవ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల కష్టాలను తెలుసుకొని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని ప్రారంభించి నిరంతరం పేద ప్రజల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి జన సైనికుడు ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో నియోజకవర్గ అభివృద్ధిలో కృషి చేయాలని ఆయన మరింత పదవులు పొందాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఎప్పుడు కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో వీర మహిళలు పాల్గొన్నారు



# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం ను జరుపుకోవాలి

- 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

- గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనంను జరుపుకోవాలని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 45వ వార్డు గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం లంబోదరుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు నవరాత్రులు నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. మూడు వేల మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విఘ్నేశ్వరుని కి నవరాత్రులు పూజిస్తూ స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ఆదేశాల ప్రకారం నిమజ్జనం ను ప్రశాంతంగా నిర్వహించాలని చెప్పారు. విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమానికి వార్డు నుంచి అత్యధికంగా మహిళలు, పెద్దలు, అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, గణేష్ నవరాత్రి యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు తల్లాడ ప్రసన్న, కుక్కడపు భిక్షం, కుక్కడపు కృష్ణ, కొప్పు సందీప్, ఉపేందర్, శంకర్, సాయి, వేణు, శివ, శ్రీకాంత్, కార్తీక్, ఉప్పి, తదితరులు పాల్గొన్నారు..





# ఎన్ ఎఫ్ బి ఎస్ పై సమావేశం నిర్వహించిన కలెక్టర్

దేవరకొండ నీలగిరి వార్త



అర్హులైన వారందరినీ గుర్తించి ఎన్ ఎఫ్ బి ఎస్ వర్తింపచేయాలని నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.దేవరకొండ ఆర్.డి.ఓ. కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను పరిశీలించి జిల్లాకు పంపాలని తెలిపారు. ముఖ్యంగా (నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్) క్రింద అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన సహాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖల సమన్వయంతో పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వై . సుదర్శన్ దేవరకొండ ఎంపీడీవో డానియల్ ,తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం శోభాయాత్ర శాంతియుతంగా జరుపుకోవాలని

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా గణేష్ నిమజ్జనం శోభాయాత్రను శాంతియుతంగా నిర్వహించుకోవాలని దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కురుమేటి రవి ప్రసాద్ శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక మండపాల వద్ద మాలాధారణ గావించిన వారు, గణపతి మండప నిర్వాహకులు నిమజ్జనం పూర్తయిన తర్వాతనే కంకణ విసర్జన తర్వాతనే మద్య మాంసాలు ముట్టాలని ప్రజలంతా ఐకమత్యంగా శాంతి యుతంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని తెలిపారు . దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ శర్మ పత్రికా ముఖంగా మాట్లాడుతూ ప్రజలంతా మన ధర్మాన్ని మన సంస్కృతిని కాపాడుతారని మా సూచనలు పాటిస్తారని ఆశిస్తూ ఈ ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి శర్మ ,ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ శర్మ ,కన్వీనర్ కుర్మేటి వంశీకృష్ణ,కార్యనిర్వాహక అధ్యక్షులు గారపాటి భాస్కర శర్మ ,ఉపాధ్యక్షులు బహుగానం చంద్రశేఖర్ శర్మ, సలహాదారులు కురుమేటి బిక్షపతి శర్మ ,శర్మ సురభి సత్యనారాయణ శర్మ ,తదితర బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది

- ఉత్తమ్ పద్మావతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులుతోగటి వేలాద్రి హైమావతి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 2

మునగాల: మండల కేంద్రంలో అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని ఉత్తమ్ పద్మావతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోగటి వేలాద్రి హైమావతి, దంపతులుఅన్నారు.మండల కేంద్రము పోలీస్ స్టేషన్ ఆవరణలో సేవ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈఅన్నదాన కార్యక్రమమును అన్నదాతలైన వేలాద్రి హేమవతి దంపతులు, రాఘవేంద్ర కుమార్ మనోహర్ కుమార్.పాల్గొని ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు.ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు. ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు. గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నదానం చేయడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంధం సైదులు,సేవ యూత్ సభ్యులు భక్తులు తదితరులుపాల్గొన్నారు.



# మిర్యాలగూడ ఎంపీడీవో పరిధిలో గల 46 గ్రామపంచాయతీల వార్డ్ ఫోటో ఓటర్ల తుది జాబితా ప్రచురణ : ఎంపీడీవో శేషగిరి శర్మ

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 2

రానున్న పంచాయతీ ఎలక్షన్స్, మండల ప్రాదేశిక పరిషత్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నాడు మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో, 46 జీపీ లలో గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 నిర్వహణ కొరకు గ్రామ పంచాయతీల వార్డు ఫోటో ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్ల జాబితాను తుది ప్రచురణ చేయడం జరిగిందని మిర్యాలగూడ ఎంపీడీవో శేషగిరి శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో అన్నదానం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన పగిడిమర్రి తరుణ్ కుమార్ సాయి ప్రియ దంపతులు వారి సోదరి పగిడిమర్రి జ్యోతిర్మయి తోపాటు మసన మోహన్ జ్యోతి దంపతులు ఆర్థిక సహాయంతో దేవరకొండ పట్టణంలోని శ్రీ మల్లికార్జున సీతారామ పెద్ద రామాలయం దేవాలయంలో వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ అధ్యక్షులు ఇడం రాములు మాట్లాడుతూ వందలాదిగా భక్తులకు ప్రతిరోజు దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ ని అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పూజలు నిర్వహించి ఆ దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఇడం రాములు, ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, డి సి పగిడిమర్రి రఘురాములు చేరిపల్లి యల్లయ్య జయలక్ష్మి, చేపూరి భీష్మ, తదితరులు పాల్గొన్నారు




# విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 2

మాడుగుల పల్లి మండలం బొమ్మకల్ గ్రామంలో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం బొమ్మ కంటి సతీష్ నవ్య, బొమ్మ కంటి వెంకన్న సరిత దంపతుల ఆధ్వర్యంలో సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ మెంబర్లతో కలిసి మండపం వద్ద గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. భక్తులు నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి రాజు, అనిల్, హరికృష్ణ,గణేష్,రాకేష్, శివ, వంశీ, బొమ్మకంటి గణేష్, వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు



# కలకోవకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 2

మునగాల:మండల పరిధిలోనికలకోవ గ్రామకాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు మరియు కార్యకర్తలసమక్షంలో బొడ్రాయి సెంటర్లో మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీప్రధానకార్యదర్శి పనస విజయ్,ఆధ్వర్యంలో కలకోవ గ్రామంనందు బొడ్రాయి సెంటర్లో డాక్టర్.వైస్.రాజశేఖర్ రెడ్డి, చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులుఅర్పించడం జరిగింది,ఈసందర్భంగా మండలప్రధానకార్యదర్శి పనస విజయ్ మాట్లాడుతూ, దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, 2004లో ముఖ్యమంత్రి అయ్యాక అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకం కానీ, ఫీజు రియంబర్స్ గాని, 108,104, సౌకర్యాలు కానీ, రైతులకు ఫ్రీ విద్యుత్ కానీ, జలశక్తి పథకం ద్వారా రైతులకు సాగునిరు కానీ ఇలా విద్యా వైద్యం రైతులకు సాగునీరు పథకాలతో వారు నేటికి చనిపోయి 16 సంవత్సరాలు అవుతున్నప్పటికీ తెలుగు రాష్ట్రాల ప్రజల మనసులో చిరకాలం బ్రతికే ఉంటారని వారు ఈ సందర్భంగా ప్రశాంగించారు,ఈ కార్యక్రమంలో బీసీయువజన సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీమండల నాయకులు కొంపెల్లి వీరబాబు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండవ చంద్రయ్య, గన్నా నరసింహారావు, సింగిల్ విండో డైరెక్టర్ మండవ శ్రీను,జూకూరి ప్రవీణ్, కుడుముల వీరయ్య,సిద్దుల వీరయ్య, కుడుముల వెంకటేశ్వర్లు, పనస పెద్ద శ్రీను, చిత్తలూరి మురళి,పనస లింగయ్య, పనస తిరపయ్య, సిద్దుల నాగేష్, తదితరులు పాల్గొని రాజశేఖర్ రెడ్డి గారికి ఘన నివాళులర్పించడం జరిగినది.



# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ గవర్నర్ ఆమోదించాలి

టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి

నీలగిరి వార్త హుజూర్ నగర్

బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయమని,దీనిని గవర్నర్ వెంటనే ఆమోదించాల్సిన అవసరం ఉందని టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అభిప్రాయపడ్డారు.

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో సిమెంట్ పరిశ్రమల కార్మికుల సమావేశంలో పాల్గొన్న రోషపతి మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ ఎన్నో పోరాటాల ఫలితమని,రాబోయే స్థానిక ఎన్నికల కంటే ముందే అమలు కావాలని కోరారు.కాంట్రాక్ట్ కార్మికుల, అంగన్వాడి,ఆశ,మధ్యాహ్న భోజనం, గ్రామపంచాయతీ,మున్సిపల్,మెప్మా ఉద్యోగులు,సిమెంట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకు 26,000 వేల రూపాయల వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశ్రమల కార్మికులకు ఉద్యోగ భద్రత, ప్రతి ఒక్కరికీ ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని,అర్హులైన కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని,60 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధ కార్మికులకు నెలకు 10,000 రూపాయలు వృద్ధాప్య పింఛన్ అందించాలని శీతల రోషపతి కోరారు.ఈ సమావేశంలో నాగరాజు,గోపి, హజారు,వెంకన్న,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నిమజ్జన చెరువు ఏర్పాట్లు పరిశీలన

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండలో గణేష్ నిమజ్జనం శుక్రవారం జరుగు తున్నందున నిమజ్జనం చేసే విఘ్నేశ్వరుల చెరువుల వద్ద ఏర్పాట్లను హిందూ ఉత్సవ సమితి, గణేష్ఉత్సవ కమిటీల అభ్యర్థన మేరకు ఏఎస్పి మంగళవారం పర్వత రావు చెరువు , భీమనపల్లి చెరువులను మునిసిపల్ ఏఈ శానిటరీ ఇన్స్పెక్టర్ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకట్ రెడ్డి, నీల రవికుమార్, నక్క వెంకటేష్ యాదవ్, వసుకుల సుధాకర్ ,ఏఈ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ సురికి శంకర్ గౌడ్, సంపంగి సైదులు, తదితరులు ఉన్నారు.



# గాంధీనగర్ సిద్ధి వినాయక మండపం లో సరస్వతీ పూజ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్లో నెలకొల్పిన సిద్ధి వినాయక గణేష్ మండపం వద్ద నవరాత్రులలో భాగంగా ఏడవ రోజు 100 మంది చిన్నారులచే సరస్వతీ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు చిన్నారులతో ప్రత్యేక పూజలు నిర్వహించగా కమిటీ సభ్యులు నోటుబుక్సు పెన్నులు అందించారు. ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ సరస్వతీ కటాక్షం అందరిపై ఉండాలని భవిష్యత్తులో మంచి చదువులతోపాటు ఉద్యోగాలు సాధించాలని ఆశీర్వదించారు. అనంతరం కమిటీ సభ్యులు మహా ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# "ఎలమంచిలి శేషసాయి జన్మదిన వేడుకలు సందర్భంగా" ఇందిరా అనాధవృద్ధాశ్రమంలో" అన్న వితరణ కార్యక్రమం"

ఎలమంచిలి శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 2

మునగాల: మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాధవృద్ధాశ్రమంలో కోదాడ పట్టణ వాస్తవ్యులు ఎలమంచిలి శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతుల కుమారుడు ఆదిశేష సాయి, జన్మదిన సందర్భంగా ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, మానసిక వికలాంగులకు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు, ఈకార్యక్రమంలో కోదాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గనాయకులు పందిరి నాగిరెడ్డి, ఎమ్మెస్ విద్యాసంస్థల సి ఈ ఓ ఎస్ఎస్ రావు, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ 16వవర్ధంతి వేడుకలు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ కోదాడనియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 2**

మునగాల: మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో మంగళవారం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ముకుందాపురం గ్రామస్థులు , వై యస్ ఆర్ అభిమానులు,పందిరి నాగిరెడ్డి , బోళ్ళ వెంకట రెడ్డి, రణబోతు అప్పిరెడ్డి లు వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ, ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి వై.యస్.ఆర్. అని వారు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ,అన్నివర్గాల విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో యం. యస్ విద్యా సంస్థల సీ.ఈ.వో.యస్. యస్.రావు, గ్రామస్తులు, లక్ష్మయ్య, సరికొండ నాగరాజు,సుందర్ రెడ్డి,రవి,ఉపేందర్,నవీన్,బ్రహ్మం, సుధాకర్ రెడ్డి,సైదులు, ఆదామ్, తదితరులు పాల్గొన్నారు.



# కలకోవ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు

**మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 2**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో చిన్న స్కూల్ వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు పనస శంకర్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004లో ముఖ్యమంత్రి అయ్యాక అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందుబాటులో ఉండాలానే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకం, ఫీజు రీయింబర్స్మెంట్, 108, 104, సౌకర్యాలు, రైతులకు ఫ్రీ విద్యుత్తు, జల శక్తి పథకం ద్వారా రైతులకు సాగునీరు, విద్యా వైద్యం, రైతులకు సాగునీరు పథకాలతో నేటికీ చనిపోయి 16 సంవత్సరాల అవుతున్నప్పటికీ తెలుగు రాష్ట్రాలలో ప్రజల మనసులో చిరకాలం బ్రతికే ఉంటారని వారి సందర్భంగా కొనియాడారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి అప్పారావు, గ్రామశాఖ ఉపాధ్యక్షులు గుండు శ్రీను, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీను, పనస సింహాద్రి, బొడ్డుపల్లి శ్రీను,చిర్ర వీరభద్రం, నిమ్మ వెంకటేశ్వర్లు, మునగలేటి వెంకటయ్య, బచ్చలకూరి సత్యం, మునగలేటి నాగేష్,చిర్రా రమేష్, తాళ్లపాక ముత్తయ్య, సోమపంగు రాములు, పాతకోట్ల విజయ్, కాంగ్రెస్ పార్టీ మహిళాసంఘం కార్యదర్శి గుండు భద్రమ్మ, మహిళా సంఘం కార్యదర్శి పనస లక్ష్మి, పనస పద్మ, సువార్త వెంకటమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



# నకెరికంటి ప్రసాద్ మృతి బాధాకరం పార్టీ కి తీరని లోటు

**నీలగిరి వార్త గరిడేపల్లి..**

గరిడేపల్లి మండలం, కొత్త గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ యువ నాయకుడు నకెరికంటి ప్రసాద్ యాక్సిడెంట్ జరిగి నాలుగు నెలలుగా చికిత్స పొందుతూ మృతి చెందినారు అనంతరం ప్రసాద్ భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్న %దీ=ా% నాయకులు, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు ఆయన చేసిన సేవలు మరువలేనవని అన్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని . వారి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు గతంలో తన వంతుగా పార్టీ కి అనేక సేవలు చేశారు సేవా నిరథితో జీవించే ఆయన ఆకాల మరణం చెందడం పార్టీ కి తీరనిలోటని అన్నారు వారు ఎక్కడున్నా వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూన్నామని అన్నారు.ఈకార్యక్రమంలో గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ కృష్ణ నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి,హుజుర్ నగర్ మాజీ జెడ్పిటిసి డాక్టర్.కొప్పుల సైదిరెడ్డి గారు,సీనియర్ నాయకులు కే.ఎల్.ఎన్.రెడ్డి గారు బీఆర్ఎస్ సర్వారం పిఎసిఎస్ మాజీ చైర్మన్ వీరంరెడ్డి శెంబిరెడ్డి, గరిడేపల్లి మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మాశెట్టి శ్రీహరి,మండల ప్రధాన కార్యదర్శి పార్థసారథి, మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, మాజీ డైరెక్టర్ పిడమర్తి అంజి, బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు రామకృష్ణ, వెంకన్న, కర్ణాటి నాగిరెడ్డి, వెంకన్న,భాస్కర్, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు తోట బిక్షం, వీరస్వామి, కొత్తగూడెం మాజి ఎంపీటీసీ కడియం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు ఇస్సాకు, రవి, గడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ మేకల శోభన్ బాబు,బీఆర్ఎస్ నాయకులు నట్టే సైదయ్య, సుధాకర్ నారాయణ, అనిల్ జానయ్య, మరియు మండల ముఖ్య నాయకులు మండల అనుబంధ సంఘాల సభ్యులు నాయకులు, వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు..కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# స్థానిక సమస్యల పై సిపిఎం పోరుబాట ఇంటింటికి సర్వే

నిజమైన లబ్ధిదారులకే వృద్ధాప్య పింఛన్ వితంతు

పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 2**

మునగాల:మండలపరిధిలోని జగన్నాథపురం గ్రామంలో స్థానిక సమస్యలపై సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామంలో సర్వే నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం భాగంగా ఇంటింటికి తిరిగి సర్వే చేయడం జరిగినది.

ఈ సర్వేలో సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు,పార్టీ జిల్లాకమిటీసభ్యులు షేక్ సైదా, పాల్గొన్నారు. సిపిఎం పార్టీమండల కార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములుమాట్లాడుతూ,స్థానిక సమస్యలలో భాగంగా నిజమైన లబ్ధిదారులకువృద్ధాప్య వితంతువు పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని.గ్రామంలోపారిశుద్ధ్యం లోపంతో దోమల బెడద ఉందని వాటి ద్వారా డెంగు విష జ్వరాలు వస్తున్నాయని మరియు ఎస్సార్ ఎస్పి కాలువలు మరమత్ చేపించి చివరి భూముల వరకు నీరుఅందించాలని.కాలువల పై లస్కర్ అని ఏర్పాటు చేయాలని తెలిపారు.ఎస్సీ కాలనీలో వర్షం వస్తే ఇండ్లలోనే నీరుచేరుతున్నది కావున డ్రైనేజీ ఏర్పాటు చేసి ఆ వాటర్ ని నిలవ ఉండకుండా డ్రైనేజీలుకల్వర్టు కట్టాలని తెలిపారు.గ్రామంలో పిచ్చి చెట్లను తొలగించాలని తెలిపారు.వెంటనే అధికారులు స్పందించి పరిష్కారం చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలకమిటీ సభ్యులు వీరబోయిన వెంకన్న. వెంపటిబ్రహ్మం. ఐద్వాజిల్లాకమిటీ సభ్యురాలు షేక్ ఖాజాబీ, శాఖకార్యదర్శిలు భూతం వెంకన్న, దైద సైదులు, డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్షులు దాసరి గురవయ్య, కార్యదర్శి స్టాలిన్, పార్టీసభ్యులు. వెంపటి పరశురాములు, షేక్ ఖాదర్, కోడి వెంకన్న, అమరగాని కనకయ్య, వెంపటి లక్ష్మయ్య, సీమ పరశురాములు, వెంపటి వెంకన్న, మహిళాసభ్యురాలు వెంపటి మైసమ్మ, కాగితాల నాగమణి, దైద జ్యోతి.పార్టీసభ్యులు తదితరులుపాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై ప్రత్యక్ష నిఘా వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త/ సెప్టెంబర్ 2 / మిర్యాలగూడ**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జనం లొ భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉదయం నుండి అర్ధరాత్రి వరకు ప్రత్యక్షంగా భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. నిమజ్జన రథాలపై వచ్చే భక్తులకు నిమజ్జన ప్రదేశంలో అంతరాయం కలగకుండా ఎస్ ఐ డి వెంకటేశ్వర్లు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు,నిమజ్జనం అనంతరం భక్తులు జాగ్రత్తగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు భద్రత ఏర్పాట్లను గమనించిన ప్రజలు భక్తులు సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నారు



# 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లు గవర్నర్ తక్షణమే ఆమోదించాలి

బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు పొలాస నరేందర్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించుటకై స్థానిక సంస్థల్లో 50 శాతం ఉన్న రిజర్వేషన్ల పరిమితిని తొలగించేందుకు పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 285 (ఏ)ను సవరిస్తూ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ ఆమోదంకై నిన్నటి రోజున సోమవారం నాడు అఖిలపక్ష నేతలు గవర్నర్ ను కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమలుకు ఆమోదం తెలుపాలని గవర్నర్ ను అఖిలపక్షం కోరిన విషయం విధితమేనని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం లభించక పోవడంతో జనాభా దామాషా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించుట ఆమోదం తెలుపాలని అఖిలపక్షం కోరిన విధంగా ఎలాంటి జాప్యం జరుగకుండా తక్షణమే బీసీ రిజర్వేషన్ బిల్లులకు ఆమోదం తెలుపాలని గవర్నర్ ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం మరియు ఉత్తర తెలంగాణ జిల్లా బీసీ సాధికారిత సంఘం పక్షాన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ గవర్నర్ ను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమలుకు 3సారు అసెంబ్లీలో ఏకగ్రీవంగా అఖిలపక్షం మద్దతివ్వడం అభినందనీయమని ఇకనైన రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం విషయంలో ఎవరిని నిందించకుండ సమన్వయంతో సమాలోచనతో సమిష్టిగా అఖిలపక్షం మద్దతుతో కేంద్రంతో కోర్టులతో బీసీ వ్యతిరేక శక్తులతో పోరాడగలరని సిఎం కు నరేందర్ విజ్ఞప్తి చేశారు కోర్టు తీర్పు దృష్ట్యా సెప్టెంబర్ 30 లోపున ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నందున న్యాయపరమైన చిక్కులు రాకుండా ఎన్నికలు పెండింగ్లో పడకుండా గత సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పలు జాగ్రత్తలు ముందుగానే వహించాలని నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు



# తాడువాయి సొసైటీ సీఈవో జిల్లా కోపరేటివ్ అధికారి వ్యవహరిస్తున్న తీరు పై తీవ్రంగా ఖండిస్తున్నాం

దీర్ఘకాలిక రుణాలపై రైతులను ఇబ్బంది పెట్టి మరి రికవరీ నోటీసులు

అందజేస్తున్న సొసైటీ అధికారులు

మండవ చంద్రయ్య మండవ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మునగాలప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 2**



మునగాల:మండల కేంద్రంలో.. మునగాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు... మండవ చంద్రయ్య మాట్లాడుతూ.... తాడువాయి సొసైటీ.. సీఈవో.. జిల్లా కోపరేటివ్ అధికారి.. వ్యవహరిస్తున్న తీరుపై... తీవ్రంగా ఖండిస్తున్నాను.... నిన్నటి రోజున.. 1.9.2025 సోమవారం.. కలకోవ గ్రామంలో దీర్ఘకాలిక రుణాలపై రైతులను ఇబ్బంది పెట్టే విధంగా... రైతులని మానసికంగా.. ఇబ్బంది పెట్టే విధంగా... రికవరీ చేసే సమయం కానీ టైం లో... రుణాలు కట్టాలని... 71 నోటీస్.. సుమారుగా 60 మందికి జారీ చేసినారు... ఇప్పుడు ఈ సమయం... వర్షాలు వచ్చి. విశ్వ జ్వరాలు వచ్చి... ప్రజలు రైతులు ఇబ్బంది పడుతున్న సమయం... వ్యవసాయానికి పెట్టుబడి కావాల్సిన సమయం... కనీసం ఆలోచన లేకుండా... అతి ఉత్సాహం.. ప్రదర్శిస్తూ... ప్రభుత్వ ఆదేశాలు లేకుండా.. అపరాధ వడ్డీ వసూలు చేస్తామని... జప్తులు చేస్తామని.. దుర్మార్గంగా ఉన్నది... ఇప్పుడు ఈ సమయంలో.. ఇలాంటి నోటీసులు జారీ చేసి... రైతులను ఇబ్బంది పెట్టే విధంగా... రికవరీ చేయాలనే.... ప్రభుత్వ ఆదేశాలు సర్క్యులర్ ఉంటే... రైతులకు చూపించాలి... కానీ.. అలాంటిది ఏమీ లేకుండా.. అసలు.. అపరాధ వడ్డీ అంటే ఏమిటి... ఒక సంవత్సరం.. కొంత అమౌంట్.. పెండింగ్ ఉంటే. దానికి అపరాధ వడ్డీ.. ఇలాంటి వడ్డీతో.. బయట ప్రైవేటు వడ్డీల కంటే... ఈ వడ్డీ అనేది చాలా దారుణంగా ఉంది రైతులకు... దీనిపై ఉన్నతాధికారులు.. సమగ్రంగా పరిశీలన చేయాలని... రైతులపై అపరాధ వడ్డీ భారాన్ని... తీసివేయాలని. అనాలోచన నిర్ణయాలతో.. రైతులకు ఇప్పుడు ఎలాంటి పంట రాని సమయంలో.. 71 నోటిస్తో.. రైతులను ఇబ్బంది పెడుతున్న... సొసైటీ సీఈవో.. మరియు జిల్లా కోపరేటివ్ అధికారిపై... తగు చర్యలు తీసుకోవాలని... రైతులకు ఇచ్చిన నోటీసుల్ని.. ఉపసంహరించుకోవాలని... డిమాండ్ చేస్తున్నాను.... ఇట్టి విషయంపై.. రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి.. జిల్లా మంత్రి గారి దృష్టికి... స్థానిక ఎమ్మెల్యే గారి దృష్టికి... జిల్లా కలెక్టర్ గారికి... రైతులపక్షాన ఫిర్యాదు చేయడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య, హెచ్చరించారు.

# నాంపల్లి ఎస్సైగా కె, లింగారెడ్డిబాధ్యత స్వీకరణ

**నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 02,**

మండల నూతన ఎస్సైగా మిర్యాలగూడ రూరల్ ఎస్సైగా పని చేస్తున్నకె,లింగారెడ్డి మంగళవారంబాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పని చేసిన మొగుళ్ళ శోభన్ బాబును నల్గొండ విఆర్ కుఅటాచ్ చేశారు.




# ప్రతి మంగళవారం'డ్రై డే'కార్యక్రమం

-వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా

ఉంచుకోవాలి -మున్సిపల్ కమిషనర్ ఖాజా ఆరీ పుద్దీన్

**నీలగిరి వార్త సెప్టెంబర్ 02 వనపర్తి జిల్లా ప్రతినిధి.పెద్ది గారి రంజిత్ కుమార్**

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 8వ వార్డ్ లో వైద్య సిబ్బంది,పట్టణ మున్సిపల్ సిబ్బందిచే డ్రై డే నిర్వహించారు. ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అదేవిధంగా ఇంటి పరిసరాలలో ఇంటి పైకప్పున ఉన్న ప్లాస్టిక్ కంటైనర్స్,పగిలిపోయిన కుండలు,పూలకుండిలు,ఎయిర్ కూలర్లు,సిమెంట్ ట్యాంకులలో,పాత టైర్లు లో నీళ్లు నిలవకుండా చూసుకోవాలని పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ఖాజా అరీ పుద్దీన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్,వార్డు ఆఫీసర్లు పరమేష్, ఆశా కార్యకర్త సుల్తానా బేగం, మున్సిపల్ సిబ్బంది రాజు,బ్రీడింగ్ చెక్కర్స్ శ్రీహరి,జస్వంత్ కాలనీవాసులు పాల్గొన్నారు.




# మిషన్ భగీరథ డిప్యూటీ ఇంజనీర్ పదవి విరమణ

- ఘనంగా శాలువాతో సత్కరించిన మండల కాంగ్రెస్ నాయకులు

**నీలగిరి వార్త సెప్టెంబర్ 2 వనపర్తి జిల్లా ప్రతినిధి.పెద్ది గారి రంజిత్ కుమార్**

వనపర్తి జిల్లా దాచే లక్ష్మయ్య గార్డెన్లో వనపర్తి మిషన్ భగీరథలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తూ, పదవి విరమణ పొందుతున్న తలకంటి మేఘారెడ్డిని మంగళవారం పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.వారు వనపర్తి నియోజకవర్గానికి కృషిచేసి, అదేవిధంగా పెబ్బేరు మండలానికి ఎంతగానో కృషి చేశారు.వారి అభివృద్ధి పనులను కొనియాడుతూ, పదవి విరమణ అనంతరం ఆనందంగా గడపాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్,తోమాలపల్లె మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,యుగంధర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,రణధీర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ రాములు,భాను ప్రకాష్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు రాజేష్,వినయ్ , తదితరులు పాల్గొన్నారు.



# మేడేపల్లి సొసైటీ వద్ద యూరియా కోసం రైతుల రద్దీ

**ముదిగొండ, నీలగిరి వార్త సెప్టెంబర్ 2 :**

ముదిగొండ మండల పరిధిలోని మేడేపల్లి సొసైటీ కార్యాలయం వద్ద యూరియా ఎరువుల కోసం రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే క్యూలైన్లలో నిలబడి రైతులు బారులు తీరారు. సరఫరా తక్కువగా ఉండటంతో రైతుల మధ్య గందరగోళం నెలకొంది.ప్రస్తుతం పంటలు కీలక దశలో ఉండటంతో యూరియా అత్యవసరమైంది. ఎరువులు ఆలస్యమైతే పంటలకు నష్టం కలుగుతుందనే ఆందోళన రైతుల్లో కనిపించింది. ఈ సందర్భంలో సొసైటీ సిబ్బంది, పోలీసులు పరిస్థితిని నియంత్రించడానికి కృషి చేశారు.రైతులు మాత్రం యూరియా సమయానికి అందేలా చూడాలని, ఎరువుల పంపిణీని సక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.




# కాకతీయ హిందూ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాకతీయ హిందూ సేవ సమితి ఆధ్వర్యంలో, సమితి అధ్యక్షులు రంజిత్ నోముల మార్గదర్శకత్వంలో వినాయక చవితి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సముద్రాల పరమేశ్వర్ , సీనియర్ నాయకులు, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీ బాకం హరి శంకర్ గ, జిల్లా సోషల్ మీడియా ఆధ్వర్యం లో శ్రీ రతన్ నోముల పాల్గొని ప్రత్యేకంగా అన్నదానంలో సేవలందించారు.అలాగే జిల్లా బీజేపీ ఆఫీసియల్ స్పోక్స్ పర్సన్ ఆడెపు వెంకటేష్ , మండల అధ్యక్షులు అపురూప రజినీష్ నేత సిద్దోజు శ్రీను , కాకతీయ హిందూ సేవ సమితి ఉపాధ్యక్షులు పోలేపక నవీన్ , బన్నీ, సందీప్, సన్నీ, మహిపాల్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వినాయకుడి ఆశీస్సులతో అన్నదానం సేవలు మరింత విస్తృతంగా జరగాలని కోరుకుంటున్నాము అని అన్నారు.

- కాకతీయ హిందూ సేవ సమితి



# యం హెచ్ యస్ ఆర్ బి లో పెండింగ్ లో ఉన్న 732 ఫార్మసీ ఆఫీసర్స్ పోస్ట్స్ నియామక ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలి

## - స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హైదరాబాద్ లో రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో ఫార్మసీ ఆఫీసర్స్ రెగ్యులర్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సమస్యలు పరిష్కారం కొరకు రాష్ట్ర ఉన్నతాధి కారులను కలిసి రీప్రజెంటేషన్ ఇచ్చి చర్చలు జరిపినాము. అధికారులు సానుకూలముగా స్పందించి ఉద్యోగుల సమస్యలు అన్నింటిని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినారు మెడికల్, హెల్త్ సర్వీస్ రీక్రూట్ మెంట్ బోర్డు లో పెండింగ్ లో ఉన్న 732 ఫార్మసీ ఆఫీసర్స్ పోస్ట్స్ ప్రొవిజనల్ మెరిట్ లీస్ట్ విడుదల చేసి, హైకోర్ట్ ఉత్తర్వులకు సంభందం లేకుండా వెంటనే నియామక ఉత్తర్వులు ఇవ్వాలి.104 సర్వీస్ లో పని చేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ కు కంటిన్యూ యేషన్ ఇచ్చి పెండింగ్ లో ఉన్న 5 నెలలు వేతనాలు వెంటనే ఇప్పించాలి.

అడ్ హాక్ ప్రమోషన్స్ ఇవ్వాలి.ప్రతీ పి హెచ్ సి లో ముగ్గురు ఫార్మసీ ఆఫీసర్స్ నియామకం, పల్లె, భస్తీ ధవాఖానాల్లో ఫార్మసీ ఆఫీసర్స్ పోస్టు శాంక్షన్ చేయాలి.టి.వి.వి.పి లో పనిచేస్తున్న ఉద్యోగుల కు 010 హెడ్ ద్వారా ట్రెజరీ నుండి వేతనాలు ఇవ్వాలి.ప్రభుత్వం ఇచ్చిన ఫార్మసీ ఆఫీసర్ జీ.వో యం. యస్ నెం. 71 టి వి వి పి ఉద్యోగుకు కూడా తొందరగా వర్తింప చేయాలి. అలాగే టీవీవీపీ ఉద్యోగుల ను కూడ ఒకే గొడుగు కిందికి తీసుకు రావాలి.రాష్టం లోని అన్నీ జోన్స్ ల లో ప్రమోషన్స్ ఇవ్వాలి.పై సమస్యలు అన్నింటి మీద రాష్ట్ర ఉన్నతాధి కారులు కమిషనర్ ఆఫ్ హెల్త్ శ్రీమతి. సర్వే సంగీత, డైరెక్టర్ ఆఫ్ హెల్త్, డా. బి. రవీంద్ర నాయక్, మెడికల్ హెల్త్ రీక్రూట్ మెంట్ బోర్డు ఇంచార్జి చంద్ర శేఖర్ (ఎ. డి ), అడిష నల్ డైరెక్టర్ శశి శ్రీ, డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి శ్వేతా మొంగా, గారలకు వివరించి చర్చలు జరుపగా అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యలు అన్ని కూడా వెంటనే పరిష్కారం చేస్తా మని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో స్టేట్ లీగల్ సెల్ అడ్ వైజర్ శ్రీ యన్.శ్యాం సుందర్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.శరత్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ జె. అశోక్, కోశాధికారి యం. యాదయ్య, ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,డి. ప్రకాష్ రావు, పద్మజ,నారాయణ,హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు శ్రీహరి, కోశాధికారి జంగయ్య,ఆనంద్ కుమార్, అలేఖ్య, రాధిక, వందన, ఎలిజబెత్, సంతోష్, అజయ్ కుమార్, భవాని, అనిత, జమీల్,గోదావరి, భాను ప్రియ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ సదస్సులో ప్రసంగించిన మేయర్

## ముఖ్య అతిథి గా హాజరైన కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలు, విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ ఏ ఐ సి ఏం 53వ వార్షిక సర్వసభ్య సమావేశం లో భాగం గా మంగళ వారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథి గా కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలు, విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ హాజరైనారు.ఈ సందర్భం గా నిర్వహించిన సమావేశంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి నగర ప్రాశస్త్యాన్ని వివరిస్తూ వరంగల్ నగరం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ప్రాధాన్యతలలో ఒకటని అందుకే ప్రభుత్వం వరుస అభివృద్ధి కార్యకలాపాలలో పెట్టుబడి పెడుతుందని,వరంగల్‌లో కొన్ని అత్యుత్తమ చారిత్రక కట్టడాలు ఉన్నాయని, భారతదేశం లోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాలలోని చాలా మంది పర్యాటకులకు ఆకర్షణగా నిలుస్తున్నాయని, ఇటీవల వరంగల్ యునెస్కో గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీస్‌లో ఎంపిక అయ్యిందని తెలియజేయడం గర్వం గా ఉందని వివరించారు.గ్రేటర్ వరంగల్ నగరాన్ని పచ్చగా తీర్చిదిద్దడానికి, మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటడం కోసం బల్దియా బడ్జెట్ నుండి 10% గ్రీన్ బడ్జెట్‌ను కేటాయించడం వల్ల ఈ గ్రీన్ అవార్డు పొందిందని ప్రధాన రహదారులు, కూడళ్లు, పట్టణ సహజ అడవులు, కాలనీలలో ఉద్యానవనాలు, సెంట్రల్ మీడియన్లు, ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలలో మొక్కలను నాటడం జరుగుతుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగరం లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం రూ.4170 కోట్లు మంజూరు చేశారని, ఈ ప్రాజెక్ట్ పురోగతి లో ఉందని, బల్దియా వ్యాప్తంగా సమగ్ర పారిశుద్ధ్యానికి కట్టుబడి ఉందని. వరంగల్ నగరంలో చాలా కాలంగా ఎదురుచూస్తున్న మామునూరు విమానాశ్రయం ఏర్పాటు కళ త్వరలో సాకారం కానుంది. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 3-10 లక్షల జనాభా కేటగిరి లో వరంగల్ 3వ అత్యంత వేగంగా అభివృద్ధి చెందే నగరంగా నిలిచిందని జనవరి 2019 నుండి వరుసగా క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా వరంగల్ "బహిరంగ మలవిసర్జన రహిత ౦౦"గా ప్రకటించబడడం తో పాటు స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 ర్యాంకింగ్‌లో వరంగల్ భారతదేశంలో 42వ స్థానంలో మరియు తెలంగాణ రాష్ట్రంలో 2వ స్థానంలో ఉందని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి డైనమిక్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతను బలోపేతం చేయడానికి 'ఇందిర మహిళా శక్తి పథకాన్ని ఆవిష్కరించిందని తెలిపారు.ఒక కోటి మంది స్వయం సహాయక సంఘాల మహిళలను



కోటీశ్వరులుగా చేయాలనే ముఖ్యమంత్రి సాహసోపేతమైన లక్ష్యం, ఈ విస్తృతమైన, బహుళ రంగాల ప్రోత్సాహం ద్వారా బలపడిందని, ఇది రుణాలు, సంస్థల ద్వారా ఆర్థిక సాధికారత, మౌలిక సదుపాయాల ద్వారా సామర్థ్య నిర్మాణం భీమా ఖర్చు-పొదుపు సేవల ద్వారా సామాజిక అభ్యున్నతికి తోడ్పడుతోందని, వడ్డీ లేని నిధులు, సూక్ష్మ సంస్థలు, పెట్రోల్ పంపులు, సౌర విద్యుత్ ప్లాంట్లు, బియ్యం మిల్లులు మౌలిక సదుపాయాలు కమ్యూనిటీ కేంద్రాలు, ప్రాసెసింగ్ హబ్‌లు, మార్కెట్ దుకాణాలు, పాఠశాలల అప్‌గ్రేడ్‌లు. ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఎస్ హెచ్ జి నడిపే ఎలక్ట్రిక్ బస్సులు,విద్య యూనిఫాం కుట్టు ఒప్పందాలు, పాఠశాల నిర్వహణ ప్రమాదాలు మరియు మరణాలకు సామాజిక భద్రత భీమా ఆర్థిక వినియోగాలు, సబ్సిడీ ఎల్ పి జీ, ఉచిత విద్యుత్, సరసమైన గృహాలు మహిళలకు ప్రయోజనాలు కలుగుతున్నాయి.

ఎస్ టి పి ప్రాజెక్టులు 2 ఎఫ్ ఎస్ టి పి. కట్టలు జంక్షన్లు అభివృద్ధి సుందరీకరణ ఇంటిగ్రేటెడ్ వేజ్ నాన్ వెజ్ మార్కెట్లు, బయో మైనింగ్ బయోగ్యాస్ ప్లాంట్లు వీధి వ్యాపారుల జోన్లు, పబ్లిక్ గార్డెన్ పిల్లల పార్కుల సుందరీకరణ, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందని, స్వయం సహాయక బృందాలు నిర్వహించే ల్యాండ్రిమార్ట్ , ముఖ్యంగా మహిళల కోసం స్వయం సహాయక సంఘాల అభ్యున్నతి సాధికారత కోసం అమలు చేయబడుతున్న కొన్ని ముఖ్యమైన పథకాలను మేయర్ ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అల్ ఇండియా కౌన్సిల్ మేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు కరీమాబాద్ చెరువు ప్రాంతంలో గణేష్ ఉజ్జన ఏర్పాటులను పరిశీలించిన వరంగల్ ఏ ఎస్ పి , సీఐ, స్థానిక కార్పొరేటర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా 5వ తారీఖు జరుగు నిమజ్జన కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాటు చేయించాలని వరంగల్ ఏసిపి నాగరాలేశుభం ప్రకాష్ కార్పొరేటర్ మరుపల్ల రవికి సూచించినారు మంగళవారం రోజున సాయంత్రం వరంగల్ ఏసిపి నాగరాలే శుభం ప్రకాష్ కార్పొరేటర్ మరుపల్ల రవి మిల్స్ కాలనీ సిఐ బొల్లం రమేష్ మహానగరపాలక సంస్థతో ఏ ఈ సుకృత తోకలిసి నిమజ్జన ప్లాట్ఫామ్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించినారు వాహనములు వచ్చు రహదారులన్నియు ఎగుడు దిగుడు లేకుండా సమాంతరంగా ఉండాలన్నారు ట్రాఫిక్కు ఇబ్బందులు కలగకుండా బ్యారికేడ్ లను ఏర్పాటు చేయించాలని వాహనములు వెళ్ళు దారిలో లైట్లు అమర్చాలన్నారు మంగళవారం రోజున సాయంత్రం వరంగల్ ఏసిపి నాగరాజు శుభం ప్రకాష్ కార్పొరేటర్ మరుపల్ల రవి మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ మహానగర పాలక సంస్థ ఏఈ సుకృతతో కలిసి నిమజ్జన ప్లాట్ఫారం వద్ద జరుగుతున్న పనుల ను పరిశీలించినారు వర్క్ ఇన్స్పెక్టర్ గుమ్మడి సుధాకర్ బోరిగేం సాయి తేజ నరిగె శ్రీనివాసులు ఉన్నారు.



# ప్రగతి కాలనీ ఫేస్-2లో వినాయక మండపం వద్ద ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

**హయత్ నగర్ నీలగిరి వార్త**

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని ప్రగతి కాలనీ ఫేస్-2లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి కాలనీ ఫేస్-2 కమిటీ సభ్యులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవ సేవే మాధవసేవ అని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా కలిసి మెలిసి భగవంతుని నామస్మరణతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు.స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. ప్రగతి కాలనీ ఫేస్-2 అసోసియేషన్ ఆధ్వర్యంలో గత పదేళ్లుగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దాదాపు 1000 మందికి పైగా అన్నదానం చేస్తున్నామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానికులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఎన్. వెంకటేష్ యాదవ్, గౌరవ అధ్యక్షులు ఎస్. మురళీధర్, ఉపాధ్యక్షులు ఏ. మహేష్, జనరల్ సెక్రటరీ ఎస్. బిక్షం, ఓబుల్ రెడ్డి, సోను, రాజు, నర్సిరెడ్డి, గండి, పరమేష్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# గోకినేపల్లిలో బీసీ డిక్లరేషన్ వేడుకలు

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 2.**

ముదిగొండ మండల పరిధిలోని గోకినేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ డిక్లరేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో తెలంగాణలో బీసీ జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రకటించిన సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం అదే రోజు గోకినేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు జరిగాయి. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాబు, సీనియర్ నాయకులు సత్యనారాయణ, ధనియాకుల రమేష్, పొన్నం రమేష్, నాగేశ్వరరావు, సతీష్, చిన్న పాషా, మౌలానా, మీగడ కోటయ్య తదితరులు పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ వైఎస్ గారి సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని గుర్తుచేశారు.



# 5న జరిగే టీజేఎఫ్ నగర మహాసభలను జయప్రదం చేయండి

## జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలి

## టియుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 2:**

ఈనెల 5వ తేదీన జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం నగర మహాసభలను విజయవంతం చేయాలని, ఈ సభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఖమ్మం నగర కమిటీ, ప్రెస్ క్లబ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్టు ఫోరం ముందుండి పోరాడుతుందని, ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం దశల వారి ఆందోళనలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్రిడేషన్ ల ప్రక్రియకు కాలయాపన చేయకుండా త్వరితగతిన అక్రిడేషన్లు ఇవ్వాలని, అదే విధంగా హెల్త్ కార్డులను అర్హులైన జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని, యూనియన్ పక్షాన చేపట్టే ఆందోళనలో ప్రతి జర్నలిస్టు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈనెల 5 న ఐఎంఏ హాల్లో జరిగే యూనియన్ నగర మహాసభలను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కావున ఈ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, వనం నాగయ్య, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, మందటి రమణ,చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి కర్రిషా అశోక్, నాయకులు సంతోష్, పి.పానకాల రావు, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, అప్పారావు, ఇసాంపల్లి వెంకటేశ్వర్లు, మోహన్, వెంకటకృష్ణ, గోవింద్, నల్లమోతు శ్రీనివాస్ , వెంకటరెడ్డి , ప్రభాకర్ రెడ్డి,రోజా, పెంటి వెంకటేశ్వర్లు, కుమార్, ఉపేందర్, ఎస్ డి యాదగిరి, శ్రీధర్, నున్న నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ముదిగొండలో బీఆర్ఎస్ ధర్నా కాలేశ్వరం రక్షణ పిలుపు

**ముదిగొండ, నీలగిరి వార్త సెప్టెంబర్ 2 :**

కాలేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోస్ కమిషన్ నివేదికను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా, నిరసన ప్రదర్శన జరిగింది. నల్ల జెండాలు, నల్ల రిబ్బన్లతో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్షల ఎకరాలకు నీరు అందించాలనే లక్ష్యంతో కాలేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ పోట్ల వెంకటప్రసాద్ తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల కార్యదర్శి గడ్డం వెంకట్, సీనియర్ నాయకులు బంక మల్లయ్య, తోట ధర్మారావు, మీగడ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు పాము సెల్వరాజు, అమరబోయిన వీరబాబు, షేక్ లాల్ సాహెబ్, తోట మల్ల గురుమూర్తి, రెడ్డి మల్ల సత్యనారాయణ, గోపిరెడ్డి అమరయ్య, పంది్రశీను, ఏలూరి రమేష్, పోట్ల రవికుమార్, కోడె బాబు, బాలయ్య, తాటికొండ ఉపేందర్, మరికంటి శ్రీను, రాయబారపు ఉపేందర్, రాజుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి "డైవర్షన్ పాలిటిక్స్"లో దిట్ట, మండిపడ్డ ఎంపీ రవిచంద్ర

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రేవంత్ రెడ్డి రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టిన 21నెలల నుంచి కేవలం "డైవర్షన్ పాలిటిక్స్"మాత్రమే చేస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పోరాటాలు చేస్తున్న ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పట్ల బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కక్ష కట్టినట్లుగా వ్యవహరిస్తున్నాయని వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అబద్ధపు, తప్పుడు ప్రచారాన్ని మొదలుపెట్టి,ఘోస్ కమిషన్ వేసి, సీబీఐ విచారణకు సిఫార్సు చేయడమంతా కూడా "డైవర్షన్ పాలిటిక్స్"లో భాగమేనని స్పష్టం చేశారు.అమెరికా పర్యటనలో ఉన్న ఎంపీ రవిచంద్ర వాషింగ్టన్ డీసీలో ఒక మీడియా సంస్థకిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ నాయకుల పట్ల కాంగ్రెస్, బీజేపీలు వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు.కాంగ్రెస్, బీజేపీలు కూడబల్కొని బీఆర్ఎస్ ను తెలంగాణ ప్రజలకు దూరం చేయాలని కుట్ర చేస్తున్నాయన్నారు "బీజేపీ నేతలు కాంగ్రెస్ వాళ్లను ఏమనరు,కాంగ్రెస్ నాయకులు బీజేపీ వాళ్ల గురించి ఏం మాట్లాడరు,ఆ రెండు పార్టీల నాయకులు బీఆర్ఎస్ ప్రముఖులను టార్గెట్ చేసి అబద్ధాలు ప్రచారం చేయడమే తమ పనిగా పెట్టుకున్నారు"అని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి 80వేల కోట్లు వెచ్చిస్తే,లక్ష కోట్లు ఖర్చు చేసినట్లు,అప్పు 2 లక్షల 77 వేల కోట్లు మాత్రమేనని "కాగ్"పేర్కొన్నప్పటికీ,7 లక్షల కోట్లు అని కాంగ్రెస్, బీజేపీల నాయకులు దుష్ప్రచారం చేస్తుండడం శోచనీయమన్నారు.ఫార్ములా ఈ-కార్ రేసులో, గొర్రెల కొనుగోళ్లలో కుంభకోణాలు చోటు చేసుకున్నట్లు,టెలిఫోన్ ట్యాపింగ్స్ జరిగినట్లు ఆ రెండు జాతీయ పార్టీల నాయకులు అబద్ధపు ప్రచారానికి ఒడిగట్టారని ఎంపీ వద్దిరాజు అన్నారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కార్,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందాయని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఈ పరిస్థితుల్లో తిరిగి ప్రజలు బీఆర్ఎస్, రాష్ట్రాన్ని సాధించి తన పదేళ్లలో బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన కేసీఆర్ వైపు చూస్తుండడంతో కాంగ్రెస్, బీజేపీ నేతలు దిక్కుతోచక "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతూ కాలక్షేపం చేస్తున్నారన్నారు.బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ ఇచ్చే విషయంలో కాంగ్రెస్ పాలకులకు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీల ఓట్లు దండుకునేందుకు హామీనిచ్చి ఆర్డినెన్సు, బిల్లు,జీవోల పేరుతో రేవంత్ రెడ్డి మభ్యపెడుతుండడాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీసీలకు 42% రిజర్వేషన్స్ అమలు జరగాలంటే పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చాలనే విషయం తెలిసి కూడా కాంగ్రెస్ నేతలు మాయమాటలతో మోసగించారని ఎంపీ వద్దిరాజు ఆవేదన చెందారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో అన్ని విధాలా బీసీలకు సముచిత గౌరవం దక్కిందని, తెలంగాణ తొలి శాసనసభ సమావేశాల సందర్భంగా 2014 జూన్ 14వతేదీన బీసీలు మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ అమలు చేయాలంటూ తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.బీసీల సంక్షేమం, అభ్యున్నతి పట్ల బీఆర్ఎస్ నిబద్ధత కలిగి ఉన్నదని,బీసీ బిల్లు పార్లమెంట్ ముందుకు వచ్చినప్పుడు తమ అధినేత కేసీఆర్ మార్గదర్శనంలో రాజ్యసభలోని నలుగురు సభ్యులం సంపూర్ణ మద్దతునిస్తామని ఎంపీ రవిచంద్ర హామీనిచ్చారు.ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా, అర్థంపర్థం లేని విమర్శలు చేస్తూ ప్రధాన ప్రతిపక్షాన్ని ఇబ్బందులు పాల్జేయాలని చూస్తే ప్రజలు సహించరని, బీఆర్ఎస్ కు తిరిగి పట్టం కట్టడం తథ్యమని ఎంపి వద్దిరాజు సుస్పష్టం చేశారు.



# నగరంలోని వేణు రావు కాలనీ ప్రసిద్ధ గణపతి దేవాలయంలో మహా అన్న ప్రసాద వితరణ

## కార్యక్రమంలో పాల్గొన్న 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**




మంగళవారం వేణు రావు కాలనీ బొమ్మల గుడి దగ్గర మహా అన్నదాన కార్యక్రమం జరిగినది ఎందుకంటే పురాతన గణపతి దేవాలయం కోరిన కోర్కెలు అనుకున్న పనులు జరుగుతాయినీ నమ్మిక ఈ అన్నదాన కార్యక్రమానికి 25 వ డివిజన్ ప్రజలు. 24 వ డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మట్టెవాడటీం సభ్యులు, దాతల సహాయంతో జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవరాజ్ శిరీష శ్రీమాన్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న మట్టెవాడ టీం సభ్యులకు యువతకు కృతజ్ఞతలు బస్వరాజు శ్రీమాన్ తెలియజేశారు.

# రైల్వే కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజన్ సెక్రెటరీ పిల్లలమర్రి రవీందర్

## సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ను కలిసిన మజ్దూర్ యూనియన్ నాయకులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రైల్వే కార్మికుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజన్ సెక్రెటరీ పిల్లలమర్రి రవీందర్, అధ్యక్షుడు కాజా బాబు లు సికింద్రాబాద్ రైల్వే డివిజన్ అధికారిని కోరారు . సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయంలో డీఆర్ఎం గోపాల కృష్ణన్ ను మజ్దూరు యూనియన్ నాయకులు కలిసి వినతి పత్రం అందించారు. రైల్వే కార్మికులకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, సమస్యలను పరిష్కరించాలని లేఖలో కోరారు. డీఆర్ఎం ను కలిసిన వారిలో అసిస్టెంట్ డివిజనల్ సెక్రెటరీ, సిసిఎస్ అధ్యక్షులు చిలుకు స్వామి, జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు బచ్చలి శ్రీనివాస్, వివిధ బ్రాంచ్ సెక్రెటరీ లు యుగంధర్ యాదవ్, సమయ్య, సంపత్, అంజియాదవ్,బాలముని, ఢిల్లీ రావు, చైర్మన్ వెంకటేష్ తదితరులు.



# వరంగల్ శివనగర్ లో వందన హై స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వినాయక ట్రస్ట్ భవన్ శ్రీ వాసవి లేన్, శివనగర్ వరంగల్ వారి ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు వందన హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. దాదాపు 100 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించారు. వారికి వినాయక ట్రస్ట్ భవన్ కమిటీ వారు సాదుల దామోదర్, మంచాల కృష్ణమూర్తి, మాటేటి అశోక్, ఉప్పుల శ్రీనివాస్ కార్యక్రమం అనంతరం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి వందన హై స్కూల్ ప్రిన్సిపాల్, ఆడెపు సాంబమూర్తి (శ్యాం ), వైస్ ప్రిన్సిపాల్ ఆడెపు విజయకుమారి,వాళ్ళ కుమార్తె మోతుకూరి సాహితి హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలను లలిత శిక్షణలో విద్యార్థిని, విద్యార్థులు నేర్చుకొని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి పి.ఈ .టీ వినయ్, మధులిక, సుప్రజ, దివ్య, సవిత ప్రదీప్, శ్యాం, స్రవంతి లను అభినందించారు, ఈ కార్యక్రమం లో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

## జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్- సెప్టెంబర్, 13వ తేదీ శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించతలపెట్టామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వరంగల్ వి.బి.నిర్మలా గీతాంబ తెలియజేశారు.ఈ సందర్భంగా న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో రెండు వేర్వేరు సమావేశాలను నిర్వహించడం జరిగింది. మొదటగా వరంగల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత వరంగల్ జిల్లా వివిధ న్యాయమూర్తులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు మాట్లాడుతూ " సెప్టెంబర్ 13, శనివారం రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ పట్ల వారి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకునేలా సహకరించాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి 01.09.2025 నుండి ప్రి-లోక్ అదాలత్ ను న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రి-లోక్ అదాలత్ కక్షిదారుల కేసును ఇరుపక్షాల అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి సులభతరం అవుతుందని భావిస్తున్నాము.

ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ సొసైటీ ట్రిబ్యునల్ కోర్టు చైర్మన్-న్యాయమూర్తి నారాయణ బాబు, న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయికుమార్, వరంగల్ జిల్లా న్యాయమూర్తులు, వరంగల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస సుధీర్, బ్యాంకు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.




# 21వ డివిజన్ స్వర్ణ భారతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మంగళవారం 21వ డివిజన్, ఎల్బీనగర్ తారకరామ వీధిలోని స్వర్ణ భారతి యూత్ అసోసియేషన్లి ఆధ్వర్యంలో ఈరోజు గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆకెన వెంకటేశ్వర్లు, అధ్యక్షులు ఆకెన రవి, కార్యదర్శి గాదే బిక్షపతి, కోశాధికారి గోరంట్ల రాజేష్, ఆకేన కిరణ్, బండారి నరేష్, సర్వ సుధాకర్, లింగబత్తిని రాము, నాగబెల్లి అశోక్, స్వర్గం దశరథం, ఘంటసాల ప్రశాంత్, గుర్రం రవి, వనం ఏకాంతం పాల్గొని దాదాపుగా 1000 మంది భక్తులకు అన్నప్రసాదాము అన్న ప్రసాద వితరణ అందించడం జరిగినదనీ నిర్వాహకులు తెలిపారు.



# అంగరంగ వైభవంగా లక్ష గరిక పూజ గరిక అర్చనలో పునీతులైన భక్తజనం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు గణపతి నవరాత్రోత్సవ కళ్యాణోత్సవ వేడుకల్లో భాగంగా నేడు మంగళవారం నీ పురస్కరించుకొని దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ శ్వేతార్క మూల గణపతి స్వామి వారికి లక్ష గరికలతో శ్వేతానికి గణపతి నామాస్వరులతో స్వయంగా భక్తులు అర్పించడం జరిగింది బ్రహ్మశ్రీ కులకర్ణి మహేష్ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణశర్మన్ ఆధ్వర్యంలో దేవాలయ ఇంచార్జ్ తుమ్మ శ్రీనివాస్ గురు స్వామి దేవులపల్లి సదానందం టమోటాల భాస్కరరావు రాజిరెడ్డి నిర్వహణలో దేవాలయ కార్యకర్తలు భక్తి జనాలతో వైభవపీతంగా జరిగిన గరిక అర్చన దేవాలయ కార్యకర్తలు సుజాత సులోచన రమాదేవి సాయి కుమారి విజయకోటి విజయలక్ష్మి ఉమాదేవి ఉమారాణి అరుణ లక్ష్మీ కల్పన సుజాత మల్లిక రజిత కవిత గౌతమ్ చందు సరోజన అనురాధ వీరేందర్ మహేష్ రెడ్డి పవన్ కుమార్ సాత్విక్ యశ్వంత్ వెంకట సాయి తేజ తదితరులు పాల్గొన్నారు పూజ అనంతరం భక్తులందరికీ అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించడం జరిగింది తిగుళ్ల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది లక్క రవి మేనేజర్ దుర్గం సుదీర్ అసిస్టెంట్ మేనేజర్ మనీ పి ఆర్ ఓ గంటా శ్రీనివాసరావు పద్మ వనమాల పద్మ కేత శ్రావణి వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ వర్ధన్నపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. తనిఖీల అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య వర్ధన్నపేట సిఐ శ్రీనివాస్, రావు ఎస్.ఐలు సాయి బాబు, రాజు పాల్గొన్నారు.

# శ్రీరాజరాజేశ్వర ఆలయం వేములవాడ లో ఆకస్మిక తనిఖీలు

## ఆలయ ఈఓ రమాదేవి పలు విభాగాల పరిశీలన తనిఖీ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం రాజన్న ఆలయం వేములవాడ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈఓ ఎల్ రమాదేవి ఆలయంలోని పలు విభాగాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో భాగంగా సెంట్రల్ గోదాం లడ్డు ప్రసాద కౌంటర్ ప్రధాన బుకింగ్ కౌంటర్‌తో పాటు కళ్యాణ కట్ట నూతనంగా ఏర్పాటు చేసిన స్వామివారి నిత్య కళ్యాణం చండీ హెూమం సత్యనారాయణ వ్రతం నిర్వహించే ప్రదేశాలను మరియు ఆలయ పరిసరాలు పరిశుభ్రతలను జాగ్రత్తగా సమీక్షించారు గోదాంలోని రికార్డులు వస్తువులను సమగ్రంగా పరిశీలించిన ఈవో రమాదేవి ఆలయ పరిపాలనా సరళత మరియు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సూచనలు మార్గదర్శకాలను సిబ్బందికి అందించారు ఈవో రమాదేవి మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సిబ్బంది అందరూ కృషి చేయాలని తెలిపారు

# కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా ధర్నా కార్యక్రమం

## ఎల్లారెడ్డి నియోజవర్గ ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

దర్నలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన చేస్తున్న కుట్రలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు చంద్ర బాబుతో కలిసి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని అన్నారు.
బీజేపీ పిఎం-కాంగ్రెస్ సీఎం కలిసి చేస్తున్న ఈ కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. తెలంగాణ ప్రదాత కేసీఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు.. తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే కుట్ర పన్నుతున్నారని అన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయ్యాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడని అన్నారు .నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడని ప్రశ్నించారు.ఇది కచ్చితంగా బడా భాయ్ - చోటా భాయ్ కలిసి ఆడుతున్న నాటకం, వాళ్ళు చేస్తున్న కుట్రనే అన్నారు. కెసిఆర్ గారి జోలికొస్తే రాష్ట్రంలోని ప్రతీ కార్యకర్త ఒక అగ్గి కణమై కదిలి రేవంత్ రెడ్డిని సెగ పుతిస్తారని అన్నారు. బెదిరింపులు కేసులు మా పార్టీకి కొత్త కాదు. రాష్ట్ర సాదనకై ఉద్యమాలు చేసిన వాళ్ళమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైన త్యాగాలైనా చేస్తామని, కాళేశ్వరం పై చేస్తున్న ఆరోపణలను కుట్రలను వెంటనే ఆపేయ్యాలని హెచ్చరించారు.



# కేసీఆర్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోం

## వేములవాడ అర్బన్ మాజీ జెడ్పీటీసీ మ్యాకల రవి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ అర్బన్ మండలం ఆరేపల్లి బ్రిడ్జి పై కేసీఆర్ చిత్రపటం తో నిరసన తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం మిడ్ మానేరు జలాశయం లోని కాళేశ్వరం నీటితో కెసిఆర్ చిత్రపటానికి జలాభిషేకం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా 30 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు రైతులకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టును దెబ్బతీసేలా వ్యాఖ్యానించడం సరైంది కాదని ప్రాజెక్టులో లోపాలు ఉంటే మరమ్మతులు చేయాలి కానీ రాజకీయ లబ్ధి కోసం దానిని వాడుకోవడం సరైంది కాదని కాంగ్రెస్ తీరును ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో పావని గౌడ్ సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్ రావు మాజీ వైస్ ఎంపిపి ఆర్సి రావు తో పాటు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి..**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో మంగళవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ గారు మరియు అదనపు కలెక్టర్ చందర్ నాయక్ ముఖ్య అతిథులుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అన్న ప్రసాద వితరణ (మధ్యాహ్న భోజనం) కార్యక్రమం జరిగినది.కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడికి నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చి వినాయకుడి పూజలో పాలు పంచుకోవడం జరిగినది. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అని కొనియాడారు.. అదేవిధంగా ఆ గణనాథుని యొక్క కృపాకటాక్షాలు జిల్లా ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్అదనపూ కలెక్టర్ చందర్ నాయక్.జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నరాల వెంకట్ రెడ్డి.టీజీవో జిల్లా అధ్యక్షులు ఆర్ దేవేందర్.టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఎం నాగరాజు మరియు వారి కార్యవర్గ సభ్యులు.టిజిఓస్ జిల్లా కార్యదర్శి సాయి రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యులు.వివిధ శాఖల జిల్లా అధికారులు..సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము ఉద్యోగులు..జనహిత గణేష్ మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు...





# శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం బద్ది పోచమ్మ వీధి శ్రీ మహాగణపతి హెూమము

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం బద్ది పోచమ్మ వీధి శ్రీ గణేష్ మండపం నందు మంగళవారం మహాగణపతి హెూమము కార్యక్రమము వైభవోపేతంగా నిర్వహించడం జరిగినది ఈ హెూమం కార్యక్రమంలో 32 జంటలు కూర్చొని వేద పండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది శ్రీ మహా గణపతి హెూమంనకు ఐదు జంటలు దాతల సహకారంతో మహాగణపతి హెూమం కార్యక్రమం సహకరించిన దాతలకు ఉత్సవ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం అన్నదానం కార్యక్రమ దాత అప్పాలభార్గవ శర్మ పూర్ణిమ వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలాగే నిత్య ప్రసాద దాతలు మధు శివాని ధాత్రి లక్ష్మీబాయి వీణ కార్తీక్ వారికి ఉత్సవ కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఎల్లా పోశెట్టి సంఘం అధ్యక్షులు పిన్నింటి హనుమాన్లు ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ కూర దేవయ్య సంఘం ఉత్సవ కమిటీ కోశాధికారి నక్క వేణుప్రధాన కార్యదర్శి కూసహరీష్ బొడ్ల రాము కాసారపు లక్ష్మణ్ చాడ రాజేష్ దొంతుల నవీన్ కుమార్ హెగ్గర్స్ సత్యం వంగల శ్రీధర్ గంప రాజు తదితరులు వ్యాపార సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఎత్తున అన్న దానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



శివపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో కొత్త బస్టాండ్ ప్రాంతంలో 17వ వార్షికోత్సవం పురస్కరించుకొని ప్రతి సంవత్సరము శివపుత్ర గణేష్ మండలి వారు ఘనంగా గణపతిని కొలుస్తూ నవరాత్రులు పురస్కరించుకొని ప్రతి సంవత్సరం చేసే అన్న ప్రసాదాన్ని సోమవారం రోజున భారీ ఎత్తున చేయడం జరిగింది సుమారు 5వేల మందికి అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సుమారు పట్టణంలోని ప్రజలు అందరూ భారీ ఎత్తున అన్న ప్రసాద్ ని స్వీకరించారు , ఈ యొక్క గణేష్ మండలి ఏర్పడి సుమారు 17 సంవత్సరాలవుతుంది ఈ 17వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు లక్ష్మీనారాయణ చిన్న శివారెడ్డి బ్రహ్మారెడ్డి హరి శేసిరెడ్డి ప్రభాకరు జానయ్య శ్రీనివాస్ రెడ్డి మల్లికార్జున్ నాగరాజు గాంధీ ఇతర కమిటీ సభ్యులు భారీ ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమం చేయడం జరిగింది

# ఎస్.ఆర్. ఫౌండేషన్ తిమ్మయ్య సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసరాల సరుకులు పంపిణీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




ఎస్.ఆర్. ఫౌండేషన్ తరపున ఆపద్బాంధవుడు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో గత వారంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వరద బాధితులకు ఒక నెలకు సరిపడా 150 కుటుంబాలకు మంగళవారం రోజున జి.ఆర్ కాలనీలో కౌండిన్య కాలనీలో తూర్పు హౌసింగ్ బోర్డ్ కాలనీలో బాధితులకు సరుకులు పంపిణీ చేయడం జరిగింది., అంతేకాకుండా ఎంతమందికి చదువుకునే పుస్తకాలు వరదల్లో చెరిగిపోయాయి వారందరికీ ఏమి అవసరాలు ఉన్నాయో అవన్నీ తెలుసుకొని పంపిణీ చేయడం జరుగుతుందని సుభాష్ రెడ్డి ప్రత్యేకంగా తెలియడం జరిగింది ,. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్ ఫౌండేషన్ సభ్యులు వెంకట్ గౌడ్, మట్టా శ్రీనివాస్,అశోక్ గౌడ్,రాజా గౌడ్,రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు,శంకర్ గౌడ్,స్వామి ,భూమ్ రెడ్డి, సంజీవ్,ఆది రాజేష్,నీల సంజీవ్,శేఖర్,జ్ఞానేశ్వర్, రామచంద్రనాయక్,, మహేందర్,శంకర్ నాయక్, బాల్ నర్సు, తోపాటు బిబిపేట్ జనగామ గ్రామాలకు చెందిన సుభాష్ రెడ్డి అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

## అన్న ప్రసాద్ వితరణకు డాక్టర్ పుట్ట మల్లికార్జున్ సహకరించారు

**నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి....**

కామారెడ్డి పట్టణ కేంద్రం మంగళవారం పట్టణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో గంగపుత్ర సంఘం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గంగపుత్ర సంఘం భవాని రోడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం2 గంటలకు అన్నదాన వితరణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మరియు అధ్యక్షులు కోరుపాల మహేందర్. ప్రధాన కార్యదర్శి కొరపాల సురేష్. ఉపాధ్యక్షులు. పాక నారాయణ. కార్యదర్శి. మరియు కార్యవర్గ సభ్యులు పంపరి విజయ్ కుమార్. దువ్వల సత్యనారాయణ. అనిల్ కుమార్. కుంట ఎల్లయ్య . దువ్వల రవికాంత్. రవికాంత్. గాద మహేందర్. అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎలాంటి అంచనీయ సంఘటన జరగకుండా గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తో కలిసి గణేష్ నిమజ్జనం నిర్వహించనున్న టేక్రియాల్ చెరువును పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణమును అనుకొని ఉన్న టేక్రియల్ చెరువులో గణేష్ నిమజ్జనం సందర్భంగా దాదాపు 700 లకు పైగా గణేషులను నిమజ్జనం చేసే అవకాశం ఉన్నదని ఆ రద్దీని దృష్టిలో పెట్టుకొని గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశృతి కలగకుండా టేక్రియాల్ చెరువు వద్ద ముందస్తు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. చెరువులోకి ఎవరు పడితే వారు వెళ్లకుండా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని, గణేష్ లను నీళ్లలో వేయడానికి పెద్ద క్రేను, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, వాటర్ ప్రూఫ్ షామియానా ఏర్పాటుచేసి రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, ఫిషరీస్ ఫైర్ తదితర శాఖలచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని గణేష్ లకు తగలకుండా విద్యుత్ వైర్లను పైకి పెంచాలని, విద్యుత్ లైట్ లను ఏర్పాటు చేయాలన్నారు. చెరుకు వచ్చే రహదారికి మరమ్మత్తు చేసి సిద్ధం చేయాలని, ఈనెల 4, 5, 6 తేదీలలో అధిక సంఖ్యలో వినాయకులు వస్తాయి కాబట్టి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి వరుస క్రమంలో నాయకులను నీళ్లలో వేసేలా పర్యవేక్షించాలని సూచించారు. కామారెడ్డి ఆర్డీవో, తాసిల్దార్, పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, కామారెడ్డి ఆర్డిఓ వీణ, తాసిల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం టేక్రియాల్ చెరువు దగ్గర వినాయకులు వచ్చే రహదారిని పరిశీలించారు.



# శివ సాయి పార్క్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో గల విద్యానగర్ కాలనీలోని విద్యానగర్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మంగళవారం రోజున గణపతి హెూమము కుంకుమార్చన అన్న ప్రసాద వితరణ సుమారు 700 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివ సాయి పార్క్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహిళలు భారీ సంఖ్యలో ప్రతిరోజు పాల్గొని నవరాత్రుల్లో ప్రతిరోజు ప్రత్యేక పూజలతో పాటు తీర్థప్రసాదాల వితరణ ప్రత్యేక భజన కార్యక్రమాలు అంతేకాకుండా సాయంత్రం అల్పాహార విందుతోపాటు కాలనీ మహిళలు భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. నిమజ్జనం సందర్భంగా గురువారం నాలుగో తారీఖు రోజున ఘనంగా నిమజ్జనం చేస్తామని అధ్యక్షుడు బోరెడ్డి శివారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బోరెడ్డి శివారెడ్డి కార్యదర్శి జగన్ కోశాధికారి ధరంపురి వర్కింగ్ అధ్యక్షులు యాదగిరి సభ్యులు ప్రభాకర్ జగన్ రెడ్డి, జగన్ రెడ్డి ఏపీ టాక్స్ రవి, కాపర్తి రాజు, రమేష్ ప్రవీణ్ స్వామి శ్రీనివాస్ తదితర సభ్యులు పాల్గొన్నారు.



# స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వర్ధంతిని పురస్కరించుకొని నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పండ్ల రాజు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా విద్యార్థులకు ఎన్నో ఉన్నత చదువులను అందించిన గొప్ప నాయకుడు అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ హాస్పిటల్ పేద ప్రజలు చికిత్స చేయించుకునేలా రూపొందించడం జరిగినది అలాగే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కామారెడ్డి నియోజకవర్గ రైతుల కష్టాలను తీర్చాలని ప్రయత్నం చేసినాడు రైతు రుణమాఫీ కూడా చేయడం జరిగింది అదేవిధంగా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎన్నో సౌకర్యాలు కల్పించిన గొప్ప నాయకుడు ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, శ్రీ కారంగుల అశోక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్ ,కన్నయ్య, రవీందర్ గౌడ్ ,గణేష్ ,తేజపు ప్రసాద్ ,ప్రసన్న ,భుఖ్య రాజు ,జమీల్ ,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరాజుద్దీన్, పడిహర్ కిరణ్,రవి ఎజాజ్ ,తాహెర్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గంపగోవర్ధన్ మరియు బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యం.కె. ముజీబోద్దీన్ నాయకత్వంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ లో మరియు కామారెడ్డి జిల్లాలోని 25 మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా మరియు రస్తా రోకో కార్యక్రమం చేపట్టారు.

ఇట్టి సందర్భంగా పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు మరియు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇది కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు, తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి,కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నది. సిబిఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే.....నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు.....తెలంగాణా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ కి అప్పజెప్పడం వెంటనే ఉపసంహరించుకోవాలి....లేదంటే మున్ముందు ధర్నా కార్యక్రమాలు ఇంకా ఉధృతం చేస్తామని, బెదిరింపులు కేసులు మా పార్టీకి కొత్త కాదని అన్నారు. ఒక వైపు రైతులు పంటలకు యూరియా లేక అల్లాడిపోతుంటే వారి గురించి పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు



# పచ్చదనం పెంచడం లో నగర పౌరుల భాగస్వామ్యం అవసరం

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

## మీ మొక్కతో వరంగల్ భవిష్యత్తు" పోస్టర్ ఆవిష్కరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పచ్చదనం పెంచడం లో నగర పౌరుల భాగస్వామ్యం అవసరం అని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. మంగళవారం ఉద్యాన వన విభాగ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కేర్ అండ్ క్యూర్ వారి ఆధ్వర్యం లో వరంగల్ ను పచ్చదనం చేద్దాం అనే బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన విధి నిర్వహణ పై కమిషనర్ దిశా నిర్దేశ్యం చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో (సి ఎస్ ఆర్) భాగంగా జీ డబ్ల్యూ ఎం సి పరిధిలో ఉన్న ఓపెన్ గ్రీన్ ల్యాండ్స్ లో భవిష్యత్తు తరాలకు చక్కని జీవితాన్ని ఇవ్వాలన్న ఉద్దేశంతో "మీ మొక్కతో వరంగల్ భవిష్యత్తు" అనే నినాదంతో పచ్చదనం తివాచి పరచడానికి బల్దియా సహకారం తో కేర్ అండ్ క్యూర్ వారి ఆధ్వర్యం లో వరంగల్ ను పచ్చదనం చేద్దాం అనే బృహత్తర కార్యక్రమానికి జి డబ్ల్యూ ఎం సి తో కలిసి ముందుకు రావడం జరిగింది. నగర పరిధి లో వివిధ స్థలాలను ఎంపిక చేసి స్పాన్సర్ చేత వారి పేరుతో మొక్కలు నాటించే వినూత్న కార్యక్రమాలను చేపట్టడం తో పాటు "స్మృతి వనం" పేరిట తమ ఆప్తులు తల్లి తండ్రి ఎవరైనా వారి మరణానంతరం వారి స్మృతి చిహ్నంగా వారు ఎన్ని మొక్కలు నాటగలిగితే అన్ని వారి పేరు మీద వారి స్పాన్సర్షిప్ తీసుకొని నాటించడం జరుగుతుందని ఈ కార్యక్రమం భవిష్యత్ తరాలకు ఒక ఆదర్శ కార్యక్రమంగా నిలుస్తుందని భావిస్తున్నట్లు ఇలాంటి చక్కని కార్యక్రమం లో త్రినగర పరిధి తో పాటు బల్దియా పరిధిలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు వారి సహకారాన్ని కోరుతున్నట్లు కమిషనర్ తెలిపారు. అనంతరం "మీ మొక్కతో వరంగల్ భవిష్యత్తు" నేపధ్యం లో రూపొందించిన పోస్టర్ ను కమిషనర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ రమేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి కేర్ అండ్ క్యూర్ వ్యవస్థాపక కార్యదర్శి ఆచార్య వెలుదండి రవి హార్టికల్టర్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.




# అన్న ప్రసాద వితరణ చేసిన వైశ్యయూత్ గణేష్ మండలి

**నీలగిరి వార్తలు:**

ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని వైశ్యభవన్లో వినాయక చవితి సందర్భంగా ఎల్లారెడ్డి వైశ్యయూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వైశ్యయూత్ గణేష్ మండలి వారు మంగళవారం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించేసారు. గణపతికి నైవేద్యం సమర్పించి, భక్తుల దర్శనం అనంతరం అన్న ప్రసాద వితరణ చేసారు. పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త సిద్ధి శ్రీధర్ వైశ్యయూత్ గణేష్ మండలి అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. దీంతో అన్నప్రసాదానికి భక్తులతో పాటు పట్టణంలోని ప్రముఖ వ్యాపారస్తులు వినాయకున్ని దర్శించుకొని అన్నప్రసాదాలు స్వీకరించి వెళ్లారు. ఈ కార్యక్రమంలో యూత్ గణేష్ మండలి కార్యవర్గ సభ్యులు ఉప్పల సంతోష్ గుప్తా, ముప్పిడి భైరవమూర్తి గుప్తా, ఓరా విట్టల్ గుప్తా, పలువురు యువ నాయకుడు పాల్గొన్నారు



# "పల్లెవాణి జనవాణి"జనసేన భరోసా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన ఆశయ సాధనలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికగా "పల్లెవాణి %-% జనవాణి" కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామని చాగల్లు మండల జనసేన నాయకులు కన్నాజి రామాంజనేయులు ప్రకటించారు.ఈ కార్యక్రమం చాగల్లు మండల కేంద్రంగా ప్రారంభమై, మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రతీ బుధవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ప్రజల సమస్యలను అర్జీ రూపంలో స్వీకరించి, వాటి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోబడతాయి. పవన్ కళ్యాణ్ కి జన్మదిన కానుకగా, ఈ కార్యక్రమాన్ని ఈ రోజు మంగళవారం ప్రకటించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు వై. శ్రీనివాస్ చేత ప్రారంభించబడింది.ఈ కార్యక్రమంలో చాగలమండలం నాయకులు కుమార్ రాజా, భూషణం, ఏపుగంటి రాజు, బోరింగ్ సుబ్రహ్మణ్యం, ఏపుగంటి నాగబాబు, బొరుసు శ్రీను, ఆలం సురేంద్ర, కొవ్వూరు నాయకులు జక్కల శ్రీను, అచ్చుతరాయుడు, దేగల రాము, సుంకర సత్తిబాబు, గంట కృష్ణ, కొప్పాక విజయకుమార్, గంగుమళ్ళ స్వామి, చౌటుపల్లి శివ, కల్లి శ్రీను,విజయ్, రేగమండ రమేష్, ఎంపీటీసీ సురేష్, ఎంపిటిసి తాతారావు, కల్లేపల్లి ప్రభాత్, కడదారి నవ్య, అయితం మణికంఠ, నామన బూరయ్య, మాణికి రెడ్డి తేజ, మరియు జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# మాజీ వైస్ ఎంపీపీ, గోపన్న మృతి సంతాపం తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని పంచాయతీ పరిధిలో ఉన్న బల్లుగూడ గ్రామస్తుడు అయినా శెట్టి. గోపన్న ( 75) మాజీ వైస్ ఎంపీపీ మృతి చెందారు. పంచాయతీలోని సీనియర్ నాయకులు 2002లో ఎంపీటీసీగా, వైస్ ఎంపీపీ గా బాధ్యతలు చేపట్టి పంచాయతీ అభివృద్ధిపై శక్తికి మించి కృషిచేసిన వ్యక్తిని గోపన్నని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొనియాడారు. ఆత్మకు శాంతి చేకూరాలని, మృతుడు గోపన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని నాయకులు తెలిపారు.




సంతాపం తెలిపిన వ్యక్తుల్లో మాజీ జెడ్పిటిసి ఎం శ్రీరాములు టి సుబ్బారావు, ఏం స్వామి కె భాస్కర్ రావు పోతంగి పంచాయతీ వైస్ సర్పంచ్ జగ్గు నాయుడు పాల్గొన్నారు.

# డుంబ్రిగూడలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

**డుంబ్రిగూడ : నీలగిరి ప్రతినిధి**

మండల కేంద్రంలోని మహానేత, అపర భగీరథుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్ రాజన్న అంటూ నినాదిస్తూ ర్యాలీనిర్వహించారు. అనంతరం స్థానిక పిహెచ్ లో రోగులకు పాలు రొట్టెలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పాంగి పరశురాం, ఎంపీపీ, జడ్పిటిసిలు బాగా ఈశ్వరి చటారి జానికమ్మ మాట్లాడుతూ పేదల పెన్నిధి 108, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు ప్రదాత, మహోన్నత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైసిపి కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.



# లక్ష్మీగణపతి యూత్ భగవంతరావునగర్ అన్నదానం కార్యక్రమం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో లక్ష్మీగణపతి యూత్ భగవంతరావునగర్ లో అన్నదానం జరిగింది ఈ కార్యక్రమం లో దాదాపు 200 పైగా మహిళలు ప్రజలు పాల్గొనడం జరిగింది మరియు వేములవాడ పట్టణ ఎస్సైలు ఎల్లగౌడ్ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు పోలీస్ సిబ్బంది టిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ గోలి మహేష్ ఈర్లపల్లి రాజు కెవి మహేష్ ముప్పిడి శ్రీనివాస్ మరియు నాయకులు ఈ కార్యక్రమంలో నిర్వాకులు నరేష్ సాయి వినయ్ టిల్లు శివ ఆవలి మహేందర్ సాగర్ సతీష్ పెద్ద ఎత్తున మహిళలు వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




# అన్న ప్రసాద వితరణ చేసిన వైశ్యయూత్ గణేష్ మండలి

**నీలగిరి వార్తలు**

ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని వైశ్యభవన్లో వినాయక చవితి సందర్భంగా ఎల్లారెడ్డి వైశ్యయూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వైశ్యయూత్ గణేష్ మండలి వారు మంగళవారం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించేసారు. గణపతికి నైవేద్యం సమర్పించి, భక్తుల దర్శనం అనంతరం అన్న ప్రసాద వితరణ చేసారు. పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త సిద్ధి శ్రీధర్ వైశ్యయూత్ గణేష్ మండలి అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. దీంతో అన్నప్రసాదానికి భక్తులతో పాటు పట్టణంలోని ప్రముఖ వ్యాపారస్తులు వినాయకున్ని దర్శించుకొని అన్నప్రసాదాలు స్వీకరించి వెళ్లారు. ఈ కార్యక్రమంలో యూత్ గణేష్ మండలి కార్యవర్గ సభ్యులు ఉప్పల సంతోష్ గుప్తా, ముప్పిడి భైరవమూర్తి గుప్తా, ఓరా విట్టల్ గుప్తా, పలువురు యువ నాయకుడు పాల్గొన్నారు



# 29వ డివిజన్లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శివ పంచాయతన క్షేత్రం లో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మంగళవారం రోజున మధ్యాహ్నం 12:30 గంటలకు శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాలలో ఏడవ రోజు భాగంగా ఈరోజు దేవాలయ ప్రాంగణంలో వాసం అరుణ సుదర్శన్ దంపతులచే అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది గత మూడు సంవత్సరాల నుండి ఆలయ ప్రాంగణంలో స్వామివారి నవరాత్రులు నిర్వహిస్తున్నటువంటి నిర్వాహకులు శ్రీరాముల సురేష్, వాసం రమేష్, వడ్డే కోటేశ్వరరావు, గుండా వంశీకృష్ణ, ఆలయ పూజారి కక్కిరేణి కృష్ణమూర్తి, ప్రశాంత్ చేతులమీదుగా నవరాత్రుల కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్యక్రమం నిర్వహించినారు స్థానిక భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని సుమారు280 మంది వరకు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది.



# గణపతి ఉత్సవాలలో పాల్గొని పూజలు నిర్వహించిన 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించుకోవడం సంతోషదాయకమని, స్వామివారి ఆశీస్సులు డివిజన్ ప్రజలందరిపై ఉండాలని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు.

శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవముల సందర్భంగా మంగళవారం రోజున 42 వడివిజన్ రంగసాయిపేటలోని శ్రీ వీరాంజనేయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ వద్ద, శ్రీ లక్ష్మీ గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాపువాడలో, సుభాష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉరుసు సికేఎం హాస్పిటల్ వద్ద ఏర్పాటుచేసిన శ్రీ వినాయక మండపాలలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ దంపతులు పాల్గొని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాలలోలి పాల్గొన్నారు.



# వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా పట్టుబడిన గంజాయి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నిన్నటి రోజున సెప్టెంబర్ 01 న డ్రగ్ కంట్రోల్ టీం వరంగల్ %ూ×% ఖానాపూర్ కి చిలకమ్మ నగర్ దాటిన తర్వాత ఎడమవైపు ఉన్న చిలుకలగుట్ట ఏరియాలో తెల్లని బస్తా సంచులు గుట్టపై నుంచి కిందకు దించుతున్నారు అని సమాచారం రాగ, ఇట్టి సమాచారం పైడ్రగ్ కంట్రోల్ టీంమరియు %ూ×%ఖానాపూర్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి చూడగా, అక్కడ నలుగురు వ్యక్తులు నాలుగు గంజాయి సంచులు, ఒక నెంబర్ ప్లేట్ లేని పల్సర్ బండి ఉండగా, వెంటనే వారిని అదుపులో తీసుకొని పంచుల సమక్షంలో నలుగురిని విచారణ చేయగా వారి వివరాలు 1) అందాల పాండు రెడ్డి ఏ పాండు ఏ నాయుడు, 2) గుల్లారి మునిరాజ్, తండ్రి: జగన్నాథ్,3) కొప్పు కోటయ్య, తండ్రి: సన్నాసిరావు 4) భూక్య సాయికుమార్ ఏ సాయి, తండ్రి: నాగులు అని తెలిపి కూలీ / వ్యవసాయం పనులు చేయడం వలన వచ్చే డబ్బులు జీవనానికి సరిపోకపోవడంతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని.గత కొన్ని రోజుల నుండి రమేష్ గిల్లమడుగుకు మజ్జి కృష్ణ ఇద్దరు గంజాయిని అమ్ముతుంటారు. విరు చెప్పిన విధంగా గంజాయినివెహికిల్ లోడ్ చేస్తే వారికి ఎక్కువ మొత్తం డబ్బులు ఇస్తానని చెప్పగా, పాండు రెడ్డి, మునిరాజ్, కోటయ్య, నాయేని రమేష్ లు సరే ఒప్పుకోని, గత కొంతకాలంగా వాళ్లు చెప్పిన స్థలంలో చెప్పిన విధంగా గంజాయి వెహికల్ లోడ్ చేసేవారు. దానికి గాను వారికి ఒక్కొక్కరికి 10,000/- రూపాయలు ఇచ్చేవారు. ఇదేక్రమములో గుర్రాలు రమేష్ తాను గుర్రాలు గ్రామం ఇంకా సమీప అడవులలో పండించిన గంజాయిని కొని కూలీల ద్వారా కలిమల ఏరియా నుండి ఆంధ్ర బార్డర్ లోని మెయిన్ రోడ్డుకు చేరవేసి అక్కడినుండి దానిని అమ్మేవాడు, రమేష్ గుర్రాలూరులోనే ఉండేవాడు రమేష్ తరపున మజ్జికృష్ణ గంజాయిని కొనేవాళ్లకు అమ్మి డబ్బులు తీసుకుని వీరికి కూలి డబ్బులు ఇచ్చేది, మిగతా డబ్బులు రమేష్ కు ఇచ్చేవాడు. ఇదే క్రమములో ఆగస్టు 21 రోజున 60 గంజాయి ప్యాకెట్లను సాయికుమార్ తీసుకువచ్చిన కారులో నింపినారు. అదే విధంగా. ఆగస్టు 27 రోజున రమేష్ కృష్ణ ఫోన్ చేసి ట్రాలీలో గంజాయి లోడ్ చేసేది ఉన్నది రమ్మని చెప్పగా పాండు, మునిరాజ్, కోటయ్య నాయిని రమేష్ లము కలిసి తులసిపాక మెయిన్ రోడ్ లో రమేష్ వద్దకు వెళ్లగా, ఆగస్ట్28 రోజున తులసిపాక మెయిన్ రోడ్ ప్రక్కన అడవిలో దాచిపెట్టిన గంజాయిని చూపించి నంబర్ లేని ట్రాలీలో లోడ్ చేయమని రమేష్ చెప్పనాడు,వారు చెప్పిన విధంగా గంజాయిని అట్టి ట్రాలీలో లోడ్ చేసిన తరువాత అప్పుడు రమేష్ వీరితో మీరు నలుగురు కలిసి ఇదే ట్రాలీలో వెళ్లిగంజాయిని సాయికుమార్ కు అప్ప చెప్పి రమ్మని చెప్పగా,ఈ నలుగురం అదే ట్రాలీలో ఎక్కి భద్రాచలం, ఇల్లందు మీదుగా వరంగల్ వైపు ప్రయాణం చేస్తూ వస్తుండగా హైవే మీద పోలీసు వారు ఎక్కువగా ఉంటారని తెలుసుకొని, గంగారం మీదుగా కొత్తగూడ నర్సంపేట వైపు వస్తుండగా, పాకాల చెరువు దాటినా తరువాత కొద్ది దూరం లో, చీకటి పడుతుండగా పోలీసు వారు ఎక్కువగా ఉండి వాహనాల తనిఖీ చేస్తున్నారు. వీరు పోలీసు వారిని దూరము నుండి గమనించి ట్రాలీని ఆపుకొని ఈ విషయాన్ని కృష్ణ కు ఫోన్ చేసి చెప్పగా, పోలీసు వారు పట్టుకుంటే ట్రాలీ కూడా పోతుందని చెప్పి గంజాయిని ఎవరికి కనిపియకుండా




అడవిలో దాచి పెట్టమని చెప్పగా, అట్టి ట్రాలీని వెనుకకు తిప్పుకొని అక్కడ నుండి సుమారు 5 కిలోమీటర్ ల దూరంలో ఒక గ్రామం దాటినా తరువాత ఎడమవైపున ఉన్న ఒక్క బోర్డు ప్రక్కన గల గుట్ట పైకి తీసుకుని వెళ్లిగంజాయిని ఎవరికీ కనపడకుండా గుట్ట పైన దాచిపెట్టి దాని పైన ఒక కవర్ తో కప్పిపెట్టి, అదే ట్రాలీలో వాళ్ళ ఉరికి వెళ్లిపోయినారు. తరువాత నిన్నటి రోజున రమేష్ ఇతనికి ఫోన్ చేసిగంజాయిని కొనడానికి సాయికుమార్ పార్టీని తీసుకొని వస్తున్నాడు, మీరు వెళ్లి గంజాయిని దాచిన ప్రదేశము ను సాయికుమార్ కు చూపెట్టమని చెప్పగా, మంగళవారం ఇతను, మునిరాజ్, కోటయ్యలు మజ్జి కృష్ణ యొక్క పల్సర్ బండిమీద గంజాయిని దాచిన ప్రదేశము గుట్ట వద్ద ఉండగా, అక్కడికి సాయికుమార్ వచినాడు, అతను వీరితో మీరు దాచిపెట్టిన గంజాయి ని చూపెట్టితె నేను బండి మాట్లాడుకొని గంజాయి తీసుకోని పోతాను అని చెప్పగా, గంజాయి దాచిన దగ్గరకు అందరు అట్టి ప్రదేశాముకు వెళ్లి చూడగా, అట్టి ప్రదేశం లో దాచిపెట్టిన గంజాయి మూటలు అలగెఉండి వాటి పైన వర్షం పడితే తడవకుండా ఉండే విదంగా, కప్పిన కవర్ అలాగేఉంది. తరువాత బండి వచ్చేలోపు ఆ గంజాయి ముటల్లనింటిని రోడ్ దగ్గరలో వేసుకొని బండి రాగానే వెంటనే లోడు చేయవచ్చు అనే ఉద్దేశంతో, పాండు సాయికుమార్ లు రోడు ప్రక్కన ఉండి వచ్చి పోయే వారిని గమనిచుకుంటూ, వీరు ఇచ్చే సిగ్నల్స్ ను బట్టి కోటయ్య మునిరాజ్ లను అట్టి గంజాయి మూటలను తీసుకురమ్మని చెప్పినారు, దాని ప్రకారమే గుట్ట పై నుండి కోటయ్య మునిరాజ్ లు పోలీస్ ల మైన మీము అక్కడకి వెళ్ళే సరికి 4 గంజాయి మూటలు తెచ్చినారు.ఇంతలో వారు మమ్ములను చూసి పారిపోతుండగా పట్టుకున్నాము. ఇవె కాకుండా ఇంక గుట్ట పైన ఇంక 19 గంజాయి మూటలు ఉన్నాయి అని చెప్పి మేము వారితో పాటు గుట్ట పైకి వెళ్తే గంజాయి దాచిపెట్టిన ప్రదేశాన్ని చూపిస్తామని చెప్పగా, పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి స్వాదినపరుచుకున్న మొత్తం 23 సంచులలో గంజాయి బరువు 763.845 %న్స్త్రతీఎం%, ఇట్టి మొత్తం ఎండు గంజాయి విలువ, కేజీ %=ం%. 50,000/- చొప్పున, మొత్తం %=ం%. 3,81,92250/- ఉంటుంది. నేరస్తులను తదుపరి చట్టరీత్యా తగు చర్య నిమిత్తంకేసు నమోదు చేసినారు. గంజాయి ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి,డ్రగ్స్ కంట్రోల్ టీం ఇన్స్ స్పెక్టర్ సతీష్, ఆర్.ఐ శివాకేశవులు,ఏఏ ఓ సల్మాన్ పాషా,ఆర్. ఎస్. ఐ లు పూర్ణ చందర్, మనోజ్,నాగరాజు, ఏ. ఎస్. ఐ సుబ్బిరామిరెడ్డి కానిస్టేబుళ్ళు నజీర్ అహ్మద్, రజాన్ పాషా,రబ్బానీ, అమరేశ్వర్,రాజ్ కుమార్, జావీద్, రమేష్, సృజన్, బాలాజీ, రాంచందర్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# డ్రైన్ లలో చెత్త తొలగింపు చేపట్టాలి

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

## 7,41,42 డివిజన్ లలో క్షేత్ర స్థాయి తనిఖీలు

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.**

డ్రైన్ లలో చెత్త తొలగింపు ప్రక్రియ చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళ వారం బల్దియా పరిధి లోని 41,42 డివిజన్ లలో క్షేత్ర స్థాయి శానిటేషన్ తనిఖీల తో పాటు 7 వ డివిజన్ లో డ్రైన్ లు నాలా ల స్థితి గతులను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకొని సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నాగమయ్య గుడి ప్రాంతంలో పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి లో అధికారులు సానిటేషన్ తనిఖీలు రెగ్యులర్ గా చేపట్టాలని సమాచారం ఇవ్వకుండా గైర్హాజరు ఐన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ రవి కుమార్ డి ఈ రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యదర్శులు సమావేశానికి రాకుంటే ఎలా ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు గ్రామిణ ప్రాంతాలలోని ప్రజల అవసరాలను, సమస్యలను గుర్తించి పరిస్కరించేదిశగా ప్రజాప్రతినిధుల సమన్వయంతో అధికారులు పనిచెయ్యాలని కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని ఎంపీడీఓ కార్యలయం నందు సర్వ సభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ కాకర్ల నారాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ మేరకు సభలో సభ్యుల ఆమోదం కొసం గ్రామాలలోని పలు అభివృద్ధి సంశాలకు సంభందించిన అజండాను ప్రవేశపెట్టారు. అలాగే అధికారులు ఆయా శాఖ వారిగా ప్రభుత్వ కార్యక్రమాలను సభకు వివరించారు. ఈ సందర్బంగా ముప్పిడి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల మౌళిక సదుపాయాల కల్పనలో అధికారులు శ్రద్ధ చూపాలని తెలిపారు. ముఖ్యంగా మంచినీటి అవసరాల విషయంలో చిత్త శుద్దితో పనిచెయ్యాలని సూచించారు. గ్రామాలలో పర్యటించిన సందర్బంలో గ్రామాలలో అధికారుల తీరుపై ప్రజలు పిర్యాదుచేస్తే చర్యలు తప్పవని అన్నారు. పార్టిల అతీతంగా పనిచెయ్యాలని, ప్రజల సంక్షేమమే ముఖ్యమని చెప్పారు. గ్రామ అభివృద్ధి గురించి, ప్రజల సమస్యల పరిస్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచెయ్యాలని సూచించారు. గ్రామాలలో డ్రైన్స్, వీధిలైట్లు, తదితర సమస్యలు తలెత్తకూడదని స్పష్టం చేసారు. సమావేశాలకు పంచాయితీ కార్యదర్శులు గైరుహాజరు కావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమణ, మండల ప్రత్యేక అధికారిని బి సుభాషిని, తాహాశిల్దార్ డి.దుర్గా ప్రసాద్, గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, జడ్పీటీసీ బొంతా వెంకట లక్ష్మి, రెవెన్యూ ఆర్డబ్ల్యూఎస్ , వెలుగు ఐసిడిసి మండల అధికారులు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.




# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దంపతులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని తెలంగాణా రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి కమీషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య దంపతులు కమీషన్ సభ్యులు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన చైర్మన్ సభ్యులకు ఆలయ అధికారులు, అర్చకులు మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ సవన మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షకులు శ్రీ కాంతికుమార్, సిబ్బంది తదితరులున్నారు.



# వైయస్సార్ కు ఘనంగా నివాళులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల గుండె ల్లో శిరస్మరణీయుడుగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గం ఇన్చార్జి తలారి వెంకట్రావు అన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని ఊరు పట్టణంలోని ది మరియు మెయిన్ రోడ్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల కుటుంబాలలో వెలుగులు నింపాలి అనే సంకల్పంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పాదయాత్ర నిర్వహించి ప్రతి ప్రాంతాన్ని పర్యటిస్తూ ప్రజల కష్టాలను తెలుసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే విద్య వైద్యం వ్యవసాయం ప్రాధాన్యతనిస్తూ పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని, రైతన్నల అభివృద్ధికి ఉచిత విద్యుత్, రైతు భరోసా పథకం, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండేందుకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్య సేవలు అందించడంతోపాటు 108104 లాంటి అంబులెన్స్ సౌకర్యాలను కల్పించి ప్రజల గుండెల్లో శిరస్మరణీయుడిగా నిలిచారన్నారు తండ్రి బాటలో తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నడుస్తూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలనను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటిలెక్చువల్ ఫోరం కార్యదర్శి బండి అబ్బులు, తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ యువజన నాయకులు కంట మని రమేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, కొవ్వూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షులు ఏలూరి విజయలక్ష్మి, కౌన్సిలర్లు మద్దిపట్ల సాయి గీత, సఖినేటిపల్లి చాందిని, చీర అరుణ, ఎస్సీ సెల్ నాయకులు మెరుపు వీర్రాజు, గుపతాల సురేష్, ఉప్పులూరి సూరిబాబు, పరిమి సోమరాజు, మారిన రామకృష్ణ, తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# మంజూరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు

## రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్

## అధికారులు లబ్ధిదారులకు పూర్తి సహాయ, సహకారాలు అందించాలి

## కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటన

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించి, లబ్ధిదారులతో ఇంటరాక్ట్ అయిన హౌజింగ్ ఎండి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 2:**

జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామాల్లో హౌజింగ్ ఎండి పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో నిర్మాణంలో ఉన్న కె. ఉమ, సిహెచ్. సునీత, వెంకటమ్మ, ఆండాలమ్మ, లలిత, వెంకటరమణమ్మ ల ఇందిరమ్మ ఇండ్లను, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన విజయకుమారి, నరేష్, మమత, రాజ్యం ల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో నిర్మాణాల్లో ఇబ్బందులు కల్గుతున్నాయా, ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు, నిర్మాణం ఖర్చు, బిల్లులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నది, మంజూరు మొదలు ఏ దశలోను అధికారులు ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. ఇంతవరకు ఎన్ని విడతల డబ్బు ఖాతాల్లో జమ అయింది అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ ఖాతాలో జమ మొత్తం ఇంటి నిర్మాణానికి వాడాలన్నారు. ఎంత ఎస్ఎఫ్టి లో ఇల్లు కడుతున్నది, ఇప్పటికి అయిన ఖర్చు, ఇంకనూ అయే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లతో సంతోషం వ్యక్తపరుస్తూ అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారని అన్నారు. అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల విషయమై సంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని గ్రూప్ గా ఏర్పాటు చేసి, ఇటుక, సిమెంట్, ఐరన్, తదితర నిర్మాణ సామాగ్రి బల్క్ గా తక్కువ రేట్ లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌజింగ్ ఎండి పర్యటన సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, ఎంపిడివో లు రామచందర్, శ్రీదేవి, అధికారులు, తదితరులు ఉన్నారు.



# శ్రీ వైష్ణవి చారిటబుల్ సేవలు ప్రశంస నీయం

## పోచంపల్లి రమణారావు

## సెయింట్ మేరీస్ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థినికి ఆర్థిక సహాయం

## 80000 చెక్కుఅందజేసిన పోచంపల్లి రమణారావు

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

సెయింట్ మేరీస్ కాలేజీలో చదువుతున్న ఇంజనీరింగ్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని గూడ మనస్విని ఫస్ట్ ఇయర్ కాలేజీ ఫీజు కొరకు శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పోచంపల్లి రమణారావు విద్యార్థిని తండ్రి గూడ జయరాం కి చెక్కు అందజేశారు. గత సంవత్సరం కూడా ఇదే అమ్మాయికి 80,000 చెక్కు అందజేయడం జరిగింది. శ్రీ వైష్ణవి చారిటబుల్ తరపున ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు విద్యాదానం చేసిన శ్రీ వైష్ణవి చారిటబుల్ సేవలు ప్రశంసనీయమని పోచంపల్లి రమణారావు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కోశాధికారి దేవులపల్లి రంగారావు మాట్లాడుతూ కీర్తిశేషులు మంత్రి సునీల్ స్థాపించి సహాయం అందిస్తున్న ట్రస్టు ద్వారా ఎంతో ప్రతిభ ఉండి ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందిస్తుండటం అభినందనీయమని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మంత్రి సునీల్ తల్లి మంత్రి లీలాబాయి దేశ్ ముఖ్ రమాకుమార్, డి అశోక్ కుమార్,గూడ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. చెక్కు అందుకున్న గూడ జయరాం ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలుతెలియజేశారు.



# పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తిప్పపూర్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించగ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆఖరి శ్వాస వరకు ప్రజల సంక్షేమం కోసం పరితపించిన నాయకుడని పేద ప్రజల ఆరాధ్య దైవం డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ హాయ్ శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మార్కెట్ కమిటీ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు బారి ఎత్తున పాల్గొన్నారు

